
ప్రజాశక్తి

బుధవారం 8 మార్చి 2023 **12** పేజీలు



తిరుపతి




చిత్తూరు

సీటు, సంతకాలకే పరిమితం..!

పురుషులదే పెత్తనం..!

- మహిళా ప్రజాప్రతినిధుల్లో మెజార్టీ 'కీలుబొమ్మలే'
- వార్తల్లో పేర్ల పక్కన భర్త పేరు ఉండాల్సిందే..



ప్రజాశక్తి - ఎడిషన్ డెస్క్

'ఎక్కడమ్మా నువ్వు లేనిది.. ఏమిటి నువ్వు చేయలేనిది..' ... 'మగువా.. మగువా... లోకానికి తెలుసా నీ విలువ..' ఈ పాటలు వింటుంటే మహిళగా గర్వించదగినవే.. అయితే ఇవన్నీ నాణానికి ఓ వైపు.. మరోవైపు మహిళలు 'బొమ్మ'గానే మిగిలిపోతున్నారు..

ముఖ్యంగా 'స్థానిక' రాజకీయాల్లో 50 శాతం రిజర్వేషన్ అని చెబుతున్నా సీటు, సంతకాలకే పరిమితం అవుతున్నారు.. 80 శాతం పదవుల్లో పురుషులదే పెత్తనం.. భర్తలు కావచ్చు. అన్నదమ్ములు, బావలు.. ఎవరైనా వారిదే ఆధిపత్యం. ఓ రకంగా చెప్పాలంటే అభివృద్ధి పనుల్లో తలమునకలై ఉంటారు.. ప్రశ్నించడానికి వీల్లేకుండా వారంతా అధికార పార్టీ మండల ఇన్‌ఛార్జిలుగానూ, నియోజకవర్గ బాధ్యులుగానూ పదవుల్లో ఉంటారు. మహిళా ప్రజాప్రతినిధుల పేర్లు కంటే వారి భర్తలే 'మీడియా'కు ఎక్కువగా కనిపిస్తారు. సమావేశాలకూ వారే హాజరవుతూ ఉంటారు. అంతేకాదు వార్తల్లో భార్య పేరు పక్కన భర్త పేరు ఖచ్చితంగా కలిపి ఇవ్వాల్సిందే. ఏతావాతా ఏమంటే మహిళా ప్రజాప్రతినిధులైనా వారి కుటుంబీకుల్లో పురుషులదే అధికారం అంతా.. ఒక విచిత్రమేమంటే భార్యలు ప్రజాప్రతినిధులుగా ఉన్నచోట భర్తపేరు 'తోక'లా పెట్టాలి. అయితే భర్తలు ప్రజాప్రతినిధులుగా ఉన్నచోట ఎక్కడా భార్యపేరు 'పక్కనే' ఉండదన్నమాట.

రాష్ట్రవ్యాప్తంగా ఈ

2 లో

'నారీ' లోకమా... నడిచే యంత్రమా...!

వృత్తికే వన్నెతెచ్చిన వనితలు

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

4 లో

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి: కమిషనర్

5 లో

'శ్రీజ' పాల ఉత్పత్తిలో ముందంజ..!

9 లో

మహిళల్లో ప్రశ్నించేతత్వం పెరగాలి


'ప్రజాశక్తి'తో ఏఎస్‌పి విమలకుమారి

8 లో

జగనన్న భూమిపూజ చేసినచోటే...

ఉగాది ఆర్భాటం ఉత్తిదే

- 30 శాతం పూర్తికాని జగనన్న గృహాలు
- నిర్మాణాలపై మౌళిక వసతులు, ధరల ప్రభావం



ప్రజాశక్తి -శ్రీకాళహస్తి

'ఇల్లు కట్టి చూడు..పెళ్లి చేసి చూడు' అనే సామెత మన అందరికీ తెలిసిందే. పెరిగిన ధరలకు ఈ నానుడి బాగా వర్తిస్తుంది. నిర్మాణ సామాగ్రి ధరలు ఆకాశానికి పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఒకే మాటలో చెప్పాలంటే నిర్మాణరంగం కుదేలైంది. ఫలితంగా జగనన్న గహ నిర్మాణాలు నత్తను తలపిస్తున్నాయి. జగనన్న లే అవుట్లు, కాలనీల వద్ద సరైన మౌళిక వసతులు లేక, ధరలేమో దిగిరాక గతేడాది డిసెంబర్ నాటికే ప్రారంభం కావాల్సిన సామూహిక గహ ప్రవేశాలు ఈ ఏడాది ఉగాదికైనా జరిగేనా చూడాలి మరి.

సొంతింటి కల నెవేర్చుకోవాలని ప్రతి ఒక్కరికీ గాఢమైన కోరిక ఉంటుంది. ఇంటి నిర్మాణం ఎంతో

4 లో

3 నుంచి పదో తరగతి పరీక్షలు

115 పరీక్ష కేంద్రాలు , 21,996 మంది విద్యార్థులు : డిఆర్ఓ



పదోతరగతి పరీక్షల నిర్వహణపై సమీక్షిస్తున్న డిఆర్ఓ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఓపెన్ స్కూలు పరీక్షలు సంబంధిత అధికారులు సమన్వయం చేసుకొని విజయవంతంగా నిర్వహించాలని డిఆర్ఓ ఎన్.రాజశేఖర్ తెలిపారు. డిఎస్పీ శ్రీనివాస్‌మూర్తి, ఆర్ఐఓ వి.రమేష్, డీఈఓ విజేంద్రరావు, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ పి.గురుస్వామిరెడ్డిలతో కలసి మంగళవారం ఉదయం డిఆర్ఓ సమావేశం హాల్‌లో 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఓపెన్‌స్కూల్ పరీక్షలు నిర్వహణపై, రెవెన్యూ, వైద్య, రవాణా, విద్యుత్తు, పోలీసు, పోస్టల్, ఖజానా, మున్సిపాలిటీ, పంచాయతీ, ఆర్‌టిసి, శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో ఏప్రిల్ 3 నుండి 18వ తేది వరకు జిల్లాలో నిర్వహించే పదవ తరగతి పరీక్షలు సంబంధిత అధికారులు సమన్వయం చేసుకొని ఏలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రతగా విధులు నిర్వహించాలన్నారు. జిల్లాలో 115 పరీక్ష కేంద్రాల్లో 21,996 మంది విద్యార్థులు, అందులో బాలురు 11,140 మంది, బాలికలు 10556 మంది పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. అలాగే ప్రైవేట్ విద్యార్థులు 436 మంది, అందులో బాలురు 268 మంది, బాలికలు 168 మంది పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు ఉంటాయని, విద్యార్థులు ఉదయం 9గంటల కల్లా ఆయా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. హాల్ టిక్కెట్లును పాఠశాలలో సకాలంలో విద్యార్థులకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని డీఈఓను ఆదేశించారు.

పరీక్షా కేంద్రాలలో సిటింగ్, లైటింగ్, తాగునీరు, మరుగుదొడ్లు ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 9గంటల కల్లా పరీక్షా కేంద్రాలకు చేరుకొనే విదంగా ఆర్‌టిసి బస్సులను నడపాలని ఆర్టీసీ అధికారులను, పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పరీక్ష కేంద్రాలకు తరలించేందుకు రవాణా శాఖ అధికారులు అవసరమైన వాహనాల ఏర్పాట్లు చేయాలని, పరీక్షలు పూర్తి అయిన తరువాత సమాధాన పత్రాలను సీల్డ్ కవర్‌లో పోస్టల్‌శాఖకు అందజేసిన వెంటనే పోస్టల్‌శాఖ పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్స్, ఏఎన్ఏంలను అందుబాటులో ఉంచాలని వైద్యఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. మున్సిపాలిటిలోను, పంచాయతీలలోను పరీక్ష కేంద్రలలో శానిటేషన్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్షకేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ షాప్‌లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన పోలీసు బందోబస్తును, పరీక్షలు జరిగే కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని పోలీస్ శాఖకు సూచించారు.

ఈనెల 15 నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు

జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈనెల15 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరుగుతాయని, పరీక్షలను మొత్తం 31,576 మంది విద్యార్థులు రాయనున్నారని తెలిపారు. 50 ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలు, ఇంటర్ మొదటి సంవత్సరం 17,366 మంది విద్యార్థులు, సెకండ్ ఇయర్ 14,210 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్ష సమయం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని, ఉదయం 8గంటల కల్లా విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్షలకు సంబంధించి సమస్యలు ఉంటే విద్యార్థులు కంట్రోల్ రూమ్ నెంబరు : 1800 4257 635, ఆర్ఐఓ తిరుపతి ఆఫీస్ హెల్ప్ లైన్ నెంబర్లు. - 88854 19096, 86885 95909 ఫోన్ నెంబర్లుకు ఫోన్‌చేసి తెలుసుకోవచ్చునని తెలిపారు.

ఓపెన్ స్కూల్ - 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి 21 పరీక్ష కేంద్రాలల్లో ఏప్రిల్ 3 నుంచి 17వ తేదీ వరకు జరుగుతాయని పరీక్ష సమయం మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు ఉందన్నారు. కార్యక్రమంలో వైద్యఆరోగ్య శాఖ నుంచి డాక్టర్ సుదర్శనం, విద్యుత్ శాఖ డీఈ శేషాద్రి, ఆర్‌టిసి కష్ణమూర్తి తపాలా శాఖ కె.ఆర్ముగమ్, ఖజానా శాఖ రెడ్డిభాస్కర్, డిప్యూటీ డీఈఓలు తదితర అధికారులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు



పారిశుధ్య నిర్వహణపై సమీపిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం వద్దని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో కమిషనర్ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, ట్రేడ్ లైసెన్స్ వసూళ్లు, క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు, స్వచ్ఛసర్వేక్షన్ అంశాలపై నగరపాలక ప్రజారోగ్య విభాగం అధికారులు, వార్డు పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రీలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో పక్కాగా జరగాలన్నారు. ఉదయం 7.30 గంటల కల్లా ప్రధాన రహదారులను శుభ్రం చేయించే పనులు పూర్తి చేయించాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడిచెత్తను వేరువేరుగా సేకరించాలని, అలానే డంపింగ్ యార్డ్‌కు తరలించాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్మికులు, రెగ్యులర్ సిబ్బంది హాజరు నమోదు పక్కాగా నమోదు చేయాలన్నారు. నగర పరిధిలో వ్యాపారం నిర్వహించే అన్ని దుకాణాలకు ట్రేడ్ లైసెన్సులు పూర్తిస్థాయిలో ఉండాలని, లేని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. క్లాప్ యూజర్ ఛార్జీల వసూళ్లు పెంచాలని ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023కు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని, క్షేత్రస్థాయిలో గహస్తులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, సానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, లోకానాథం, నరసింహ పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల సంఘం

మురళీకి నంది అవార్డు



నంది అవార్డు అందుకుంటున్న జేపసీ నాయకులు మురళి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: వాసవి క్లబ్ సూపర్ స్టార్ ఆధ్వర్యంలో విజయవాడలోని శ్రీకన్యకా పరమేశ్వరి అన్న సత్రం కమిటీ భవనంలో ఆదివారం ఉభయ తెలుగురాష్ట్రాలలో ఉత్తమసేవలు అందించిన వికలాంగుల నాయకులకు నిర్వహించిన నంది విశిష్ట పురస్కారాలు అందించారు. ఈకార్యక్రమంలో వికలాంగులకు ఉత్తమసేవలు అందించిన నిరుద్యోగ వికలాంగుల సంఘాల జేపీసీ చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ఏ.మురళి నంది అవార్డు అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ వికలాంగులకు వివాహాలు జరిపించడం, వికలాంగుల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కషి చేయడం, వికలాంగుల హక్కుల చట్టం 2016 మేరకు వికలాంగులపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలపై కేసుల నమోదుకు కషి చేసినందుకు గాను నంది విశిష్ట పురస్కారాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. వాసవి క్లబ్ సూపర్‌స్టార్ నిర్వాహకులు లలితారాణికి ధన్యవాదాలు తెలిపారు. నంది అవార్డు అందుకున్న ఏ.మురళి సేవాభావం పట్ల మరింతగా బాధ్యత పెరిగిందన్నారు. వికలాంగుల శాఖ ఏడీ శ్రీనివాసులు, వికలాంగుల సంఘం నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

(మొదటిపేజీ తరువాయి)

సీటు, సంతకాలకే పరిమితం..!

పురుషులదే పెత్తనం..!

పరిస్థితే ఉన్నా తిరుపతి జిల్లానూ అతీతం కాదు.. తిరుపతి కార్పొరేషన్‌లో అయితే ప్రారంభోత్సవాల్లో పడతులు ఉండాలి కాబట్టి 'ఆ ఇద్దరూ' ఉంటారు. పెత్తనమంతా 'పెద్ద కుటుంబానిదే'. అలాగే కౌన్సిలర్లుగా మహిళలుంటే కాంట్రాక్టర్లు భర్తేలే ఉంటారు.. ఏ డివిజన్ అభివృద్ధి బాధ్యత (కమీషన్) ఆ డివిజన్‌కే చెందాలన్నమాట. ప్రధానంగా పుత్తూరులో 'స్థానిక' మండల ప్రజాప్రతినిధులుగా మహిళలు గెలిచినా పెత్తనమంతా కొడుకు, భర్త, తమ్ముడిదే. మున్సిపాలిటీల్లోనూ మెజార్టీ మహిళా కౌన్సిలర్లు స్థానంలో పురుషులే 'చక్రవర్తులు'. పోనీ పక్కనే ఉన్న నగరిలో ఏమైనా భిన్నంగా ఉందా అంటే మండల ప్రజాప్రతినిధులకు సంబంధించి భర్తలదే అధికారమంతా. కెవిబిపురంలోనూ భర్తకే అధికార 'ఆనందం'. ఇక వెంకటగిరి మున్సిపాలిటీలో ప్రధాన బాధ్యతల్లో ఉన్న పదవుల్లో బావ, భర్తదే అధికారం. వెదురుకుప్పం మండలంలో 'స్థానిక' ప్రధాన 'బండి' భర్తే లాగుతాడు.. కార్వేటినగరంలో ఎపుడూ భర్తతో పేరు ముడివేసుకుని ఉంటుంది. తొట్టంబేడు జడ్‌పిటిసి పదవి ఆ ఇంటికి 'రత్నమే'. కొన్నిచోట్ల దళితులు, గిరిజనులు 'స్థానిక' సంస్థల్లో గెలుపొందినా అక్కడ భర్త కాకుండా, ఆ ఊరి 'పెత్తందారు'దే అధికారమంతా. ఏదిఏమైనా మహిళా రిజర్వేషన్ దక్కించుకోడానికి కొన్ని ఏళ్లు పట్టింది.. దాన్ని సద్వినియోగం చేసుకోడానికి మహిళల్లోనే కాదు, పురుషుల్లోనూ 'మార్పు' రావాలి. అపుడే మహిళా సాధికారత దిశగా సమాజం అడుగులు వేస్తుంది.

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అంధ విద్యార్థులు

ప్రజాశక్తి -తిరుమల: తిరుమల శ్రీవారిని మంగళవారం దాదాపు 400 మంది అంధ విద్యార్థులు, ప్రత్యేక ప్రతిభావంతులు దర్శించుకున్నారు. హైదరాబాద్ కు చెందిన శ్రీ అష్టోత్తర శత చుక్కల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీరు మంగళవారం తిరుమలకు చేరుకున్నరు. వీరికి టిటిడి అధికారులు స్వామి వారి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వారు పొందిన దివ్యానుభూతికి ఆనందం వ్యక్తం చేశారు. దర్శన ఏర్పాట్లు చేసిన టిటిడి అధికారులకు కతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు వేణు, ఇతర టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

(మొదటిపేజీ తరువాయి)

జగనన్న భూమిపూజ చేసినచోటే...

ఉగాది ఆర్భాటం ఉత్తిదే

ఖర్చు. శ్రమతో కూడుకున్న పని. పాలకుల విధానాలతో నిత్యావసరాలతో పాటు, నిర్మాణ రంగానికి చెందిన ధరలు భారీగా పెరిగాయి. ఈ పెరిగిన ధరలు పేద, మధ్య తరగతి ప్రజల పాలిట శాపంగా మారాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇల్లులేని పేద, మధ్య తరగతి వారికి జగనన్న కాలనీల్లో పక్కా గహాలు మంజూరు చేశారు. ఇంటి నిర్మాణం కోసం ఒక్కొక్కరికి రూ.1.80లక్షలు నిధులు కేటాయించారు. ప్రభుత్వం ఇచ్చే ఈ సొమ్ము ఏ మూలకూ చాలడం లేదు. ఫలితంగా జగనన్న కాలనీల్లో మూడేళ్లుగా కనీసం 30 శాతం ఇళ్లు కూడా పూర్తి కాలేదు. ప్రభుత్వం ఇచ్చే సొమ్ము చాలక పోవడంతో నిర్మాణదారులు ప్రైవేటుగా అప్పు చేయాల్సి వస్తోంది. కొవిడ్ తరువాత సిమెంటు, స్టీలు వంటి నిర్మాణ సామాగ్రి ధర ఆకాశానికి పెరిగి పోయింది. ఇక పెయింట్ 50శాతం, కూలీ 40శాతం వరకు పెరిగింది. ఇవే కాకుండా వైరింగ్, ప్లంబింగ్, విద్యుత్ వైర్లు, స్విచ్ బోర్డులు, తలుపులు, కిటికీలు, టైల్స్ ఇలా ఏ వస్తువు చూసినా ధర ఆకాశం అంటుతోంది. కొవిడ్ కు మునుపు సిమెంటు బస్తా రూ.230 ఉండేది. ఇపుడు అదే బస్తా రూ.400 పలుకుతోంది. స్టీలు అయితే ప్రస్తుతం టన్ను ఏకంగా రూ.92వేలు దాటింది. గతంలో ట్రాక్టరు ఇసుక రూ.2వేలు లోపే ఉండేది. ఇపుడు రూ.4వేలు దాటుతోంది. అయినా నాణ్యమైన ఇసుక దొరకడం లేదు. పెరిగిన ధరలకు భయపడి లబ్దిదారులు ఇళ్ల నిర్మాణాలకు ముందుకు రావడం లేదు.

యూనిట్ ధర తగ్గించడంతో...

గతంతో పోల్చుకుంటే ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే యూనిట్ ధర రాష్ట్ర ప్రభుత్వం తగ్గించింది. టీడీపీ హయాంలో ఒక్కోఇంటికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.80లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.50లక్షలు ఇచ్చే వారు. ఎస్సీ, ఎస్టీలకు అయితే యూనిట్ ధర పెంచేవారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం గ్రామాలైనా, పట్టణాలైనా యూనిట్ ధర రూ.1,80లక్షలు మాత్రమే చెల్లిస్తోంది. జగనన్న కాలనీల్లో పేదలకు పెద్ద ఎత్తున ఇళ్లు మంజూరు చేసినా... యూనిట్ ధర పెంచక పోవడంతో ఇక్కడ నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. ప్రస్తుతం ఇళ్ల నిర్మాణానికి ఇస్తున్న సొమ్ము కూడా కేంద్ర ప్రభుత్వానిదే. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుంటోంది తప్ప... నిర్మాణం కోసం ఒక్క పైసా కూడా ఇవ్వడం లేదు. అయినా ఈ సొమ్ము తామే ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది.

జగనన్న పూజ చేసిన కాలనీలోనే..

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి ధరలు శాపంగా మారాయి. శ్రీకాళహస్తి మండలం ఊరందూరు లే అవుట్ లో 167 ఎకరాల విస్తీర్ణంలో 6,231 మందికి ఇంటి పట్టాలు ఇచ్చారు. ఇందులో శ్రీకాళహస్తి గ్రామీణ ప్రాంతం వారికి 313, శ్రీకాళహస్తి పట్టణం వారికి 2,853, ఏర్పేడు వారికి 1,017 మొత్తం 4,183 ఇళ్లు మంజూరు చేయగా, ఇక్కడ ఇంకా 958 మంది ఇళ్ల నిర్మాణం ప్రారంభించలేదు. మిగిలిన వాటిలో 30 శాతం కూడా ఇళ్ల నిర్మాణం పూర్తి కాలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ స్వయంగా భూమి పూజ చేసిన జగనన్న కాలనీలోనే దుస్థితి ఇలా ఉంటే మిగిలిన కాలనీల్లో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఇళ్ల నిర్మాణం వేగవంతం కావాలంటే కేంద్ర ప్రభుత్వ వాటాతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని లబ్దిదారులు కోరుతున్నారు.

ఎన్నికల నియమావళి అనుసరించాలి



ప్రజాశక్తి-పెద్దపంజాణి: శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఎన్నికల ప్రవర్తనా నియమావళి పాటించాలని మండల పరిషత్ అభివద్ధి అధికారి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నోడల్ ఆఫీసర్ నోడల్ ఆఫీసర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. మంగళవారం కోగిలేరు గ్రామ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా సిబ్బంది హాజరు, పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ మండలం కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో టీచర్స్, పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలకు పోలింగ్ స్టేషన్లు వేరు, వేరుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఓటర్లకు ఇబ్బంది లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేసి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి.గణపతి, డిజిటల్ అసిస్టెంట్ జ్యోతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో తల్లీబిడ్డ మృతి



ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: అనుమానాస్పద స్థితిలో తల్లీబిడ్డ మృతి చెందిన సంఘటన మండలంలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల మేరకు వివరాలిలా... నాగేంద్ర గౌడ అనంతపురం జిల్లా వాసి. అతను బతుకు తెరువుకు ఎస్ఆర్ పురం మండలం డిఆర్డిఒ సంస్థలో పనిచేసేవాడు. నాగేంద్ర గౌడ్‌కు భార్య మహేశ్వరి, ఒక బిడ్డ ఉన్నారు. వారు పుల్లూరు క్రాస్‌లో జీవనం సాగించేవారు. ఈనెల 5వ తేదీ భార్యాభర్తలు గొడవపడటంతో భార్య మహేశ్వరి బిడ్డను తీసుకొని వెళ్ళిపోయింది. దీంతో భర్త నాగేంద్ర గౌడ్ పోలీసులకు మిస్సింగ్ కేస్ ఇవ్వడం జరిగింది. మంగళవారం పాకాల మండలం నేంద్రగుంట చెరువులో తల్లీబిడ్డ అనుమానాస్పద స్థితిలో చనిపోయారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దిశా యాప్‌ను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-నగరి: బాలికలు దిశా యాప్‌ను వినియోగించుకోవాలని స్థానిక సీడీపీఓ కష్ణవేణి సూచించారు. ఆమె నగరి బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన భేటీ పడావో-భేటీ బచావో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు విద్యలో రాణించాలని తెలిపారు. భావితరాలకు విద్యతోనే అభివద్ధి సాధ్యమన్నారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓం నమశివాయం, స్కూల్ అసిస్టెంట్ కష్ణవేణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఇందిరా ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



ప్రజాశక్తి-పాలసముద్రం: వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే అనారోగ్యానికి గురికారని పిహెచ్‌సి సూపర్‌వైజర్ సుశీల తెలిపారు. మంగళవారం శ్రీ కావేరి రాజు పురం ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు హెచ్‌ఎం శ్యామలమ్మ, ఎంఎల్‌హెచ్‌ఒ సునీత సమీక్షంలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ సుశీల మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. డైటింగ్ పేరుతో చాలామంది విద్యార్థులు అతి తక్కువగా తింటూ బలహీనతకు గురవుతుంటారని, అలాంటివారు మంచి పోషక ఆహారం తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి తప్పకుండా ఐరన్ టాబ్లెట్ వాడాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఐఎన్ టాబ్లెట్లు అందించారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎం రేవతి, ఆశ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

గరుడ వాహనంపై నారాయణుడి దర్శనం



ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని వేపంజేరి గ్రామంలోని లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో గరుడ వాహనంపై నారాయణుడు భక్తులకు ప్రత్యేక దర్శనమిచ్చారు. పౌర్ణమి సందర్భంగా మంగళవారం గడువాహనంపై నారాయణుని ఉంచి పట్టు వస్త్రాలు, పూలహారాలతో ప్రత్యేక అలంకరణ చేసి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యుఎస్‌ఎకి చెందిన శేషాద్రి రంగస్వామి గరుడసేవ పూజకు ఉభయదారులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ నల్లా వెంకటేష్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాళి



ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని రాయలపేట పంచాయతీ పరిధిలోని చిలకపత్తూరు గ్రామానికి చెందిన కోదండ రామయ్య (65) అనారోగ్యంతో సోమవారం మతి చెందారు. స్థానిక నాయకుల సమాచారంతో ఎమ్మెల్యే వెంకటే గౌడ గ్రామానికి చేరుకొని భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని మేనమామ ఎంపీపీ రెడ్డప్పను ఎమ్మెల్యే వెంకటే గౌడ ఓదార్చి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎంపీ డీవో శ్రీనివాస్ విశ్వనాథ్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెటింగ్ ఛైర్మన్ ప్రహ్లాద, మండల కన్వీనర్ బాగా రెడ్డి, వైస్ ఎంపీపీ అంజమ్మ, సూహెబ్, పెద్దపంజాణి పంచాయ తీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం తదితరులు నివాళులర్పించారు.

ట్రాక్టర్ నుండి కింద పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి- దొరవారిసత్రం: కుప్పారెడ్డిపాలెం గ్రామ సమీపంలోని పాల కాల్వ వద్ద మంగళవారం జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో దొరవారిసత్రం గ్రామానికి చెందిన తిరుపతి వెంకటేశ్వర్లు(42) మతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. పాలకాలువ నుంచి ట్రాక్టర్ దొరవారిసత్రం వైపు వస్తూండగా వెంకటేశ్వర్లు ట్రాక్టర్‌లో నుంచి అదుపుతప్పి కింద పడి మృతిచెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎస్సై తిరుమలరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ముందస్తు హోలీ



ప్రజాశక్తి-కార్వేటినగరం: ముందస్తు హోలీ పండుగ వేడుకలను మంగళవారం రాజస్తాన్ మహిళలు, పురుషులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా రంగులు చల్లుకుని రాజస్థాన్ ఆనవాయితీలో భాగంగా నత్యాలు చేశారు. అనంతరం వారి ఇష్ట దైవానికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ క్రమంలో భాగంగా స్థానిక యువతీ, యువకులు రంగులు చల్లుకుంటూ ముందస్తు హోలీ సంబరాలు చేసుకున్నారు. రాజస్తాన్ మహిళలు సినీ సంగీతాలకు చేసిన నత్యాలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నారు.

ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం



ప్రజాశక్తి-కుప్పం: స్థానిక పట్టణంలోని బిఆర్‌డి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం విజయవంతమైనట్లు నోవా సంతాన సాఫల్య వైద్యశాల వైద్యులు డాక్టర్ ఆర్ లావణ్య, డాక్టర్ ఎం హరితలు తెలిపారు. వీరు సంతానం లేని 60 మంది దంపతులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పంలో అంతర్జాతీయ ప్రమాణాలతో సంతానం లేని పేద, మధ్యతరగతి దంపతులకు తక్కువ ఖర్చుతో స్కానింగ్ వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. సంతానం లేని దంపతులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిత, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

In the Court of the : Senior Civil Judge, Penukonda.

I.A. 18/2022 O.S. No.: 15/2018

Between:-

G. Sreenivasulu (others) - Petitioners

And

G. Venkatesulu (others) - Respondents

Notice to Respondent No. R11 and R15

To,

R11: N. Govindu S/o. N.Kristappa, 41years, D.No. 2-50, Kelavali (Village) Turlapalli Post, Peddapanjani (M), Chitoor Dist.

R15: Bharathi W/o. Gopinath, 44 years, Venkatareddypalli (Vi), Penukonda (M), Sri Sathyasai Dist.

యిందు మూలంగా మీకు తెలియజేయడం ఏమనగా పై దావానందు మిమ్మల్ని ప్రతివాదులుగా చేరుస్తూ దాఖలు చేసిన పై అర్జీ మీకు ఎన్ని సార్లు నోటీసులు పంపించిన మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. మీ హాజరు నిమిత్తం దావా 15-03-2023వ తేదీన వాయిదా వేసినారు. కావున 15-03-2023వ తేదీన పై కోర్టులో ఉదయం 10:30 గంటలకు ఖుద్దున గాని వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేనిచే పరోక్షంగా తీర్మానించెదరు.

(By the Order of the Court)

Md. Asif, Advocate
Penukonda, Sri Sathya Sai Dist.

'నారీ' లోకమా... నడిచే యంత్రమా...!

వృత్తికే వన్నెతెచ్చిన వనితలు

నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

'ఎక్కడమ్మా నువ్వు లేనిది.. ఏమిటి నువ్వు చేయలేనిది..' వాస్తవం.. అన్ని రంగాల్లోనూ మహిళలు రాణిస్తున్నారు.. ఇంట్లో గృహిణిగానూ, బయట శ్రామిక మహిళ మహిళగానూ నడిచే యంత్రంలా శ్రమిస్తున్నారు. అవనిపైనా, ఆకాశంపైకి పురుషులతో సమానంగా దూసుకుపోతున్నారు.. ఇదంతా ఓ పార్శ్వం.. మరోవైపు గృహహింస, పనిచేసే చోట లైంగిక వేధింపులు, దళితులైతే వివక్ష రూపంలోనూ మానసికంగా హింసకు గురవుతున్నారు. చట్టాలు ఎన్ని ఉన్నా ఇప్పటికీ ఇంటా బయటా మహిళకు నిర్ణయించే అధికారం లేదన్నది వాస్తవం. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ పుణ్యమా అని అధికారంలో ఉన్నా కొన్నిచోట్ల 'రబ్బర్‌స్టాంపు'గానే ఉన్నారు. ఏదిఏమైనా ఈ ఏడాది మహిళా దినోత్సవ నినాదం 'సుస్థిరమైన రేపటికోసం.. లింగ సమానత్వం' .. అందుకోసం నినదిద్దాం.. గళమెత్తి ప్రశ్నిద్దాం.. మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళల మనోభావాలను మీడియాతో పంచుకున్నారు.

పెళ్లయ్యాక డాక్టర్‌నయ్యా

వి.వనజాక్షమ్మ, కార్డియాలజిస్టు ప్రొఫెసర్, స్విమ్స్



సాయం చేయాలనే ఆలోచనతో వైద్యవృత్తిలోకి వచ్చాను. రోగి జబ్బును నయం చేసుకుని తిరిగి వెళ్లేటపుడు వారి మోములో చిరునవ్వు మా శ్రమను మరిచిపోయేలా చేస్తుంది. మేం ఇద్దరం. మా చెల్లెలు టీచర్‌గా పనిచేస్తోంది. పెళ్లయిన తర్వాత నా భర్త ప్రోత్సాహంతో డాక్టర్ కోర్సు చదివి, కార్డియాలజిస్ట్‌గా 2005లో స్విమ్స్‌లో చేరాను. అసిస్టెంట్ ప్రొఫెసర్ నుంచి ప్రొఫెసర్ వరకూ ఎదిగాను. మేం హైదరాబాద్‌లో ఉన్నపుడు ఓ చిన్నారి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ మృతిచెందింది. ఆ ఘటన నన్ను కలచివేసింది. ఇంత చదివి పాపను కాపాడలేకపోయామని గదిలో కూర్చుని ఏడ్చుకున్నాను. అప్పటినుంచి వెనుదిరిగి చూడలేదు. గుండె సంబంధిత వ్యాధుల నిపుణురాలిగా వేలాదిమందికి వైద్యం అందిస్తున్నాను. హక్కుల కోసం పోరాడుతూనే యువత శక్తివంతంగా ఎదగాలి.

తల్లిదండ్రులు బాధ్యతగా ఉండాలి

జె.సంధ్య, ప్రధానోపాధ్యాయురాలు, ఎస్‌వి హైస్కూల్, తిరుపతి.



మేం ముగ్గురం అమ్మాయిలం. నేను పెద్దమ్మాయి. మా చెల్లెలు టీచర్‌గా పనిచేస్తోంది. నాన్న వృత్తిరీత్యా ఆర్టీసీలో పనిచేస్తుండడంతో తరచూ బదిలీలు ఉండేవి. మా చదువుకు ఇబ్బంది కలగకూడదని మమ్మల్ని తమిళనాడులోని వేలూరులో చదివించాడు. నేను చదువుకున్న స్కూల్లోనే మొదట టీచర్‌గా పనిచేశాను. తర్వాత బదిలీపై టిటిడికి వచ్చాను. అనుభవరీత్యా ఉద్యోగోన్నతితో ప్రధానోపాధ్యాయురాలి స్థాయికి ఎదిగాను. పిల్లల విషయంలో తల్లిదండ్రులు బాధ్యతగా ఉండాలి. వారి కదలికలపై ఓ కన్నేసి ఉంచాలి. ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్లు వంటి వాటికి దూరంగా ఉంచి, చదువుపై మక్కువ పెరిగేలా చేయాలి.

అవసరం మేరకే సాంకేతికత వాడాలి

వి.పద్మావతమ్మ, ప్రధానోపాధ్యాయురాలు, ఎస్‌వి ఓరియంటల్ హైస్కూల్, తిరుపతి



వి.నాగరత్నంరెడ్డి, శాంతమ్మలకు ఐరాల మండలం ఎర్రంపల్లిలో జన్మించాను. నాన్న ప్రోత్సాహంతో చదివి టీచర్నయ్యాను. 1992 నుంచి టిటిడి స్కూళ్లల్లో పనిచేస్తూ వచ్చాను. 2014లో హెచ్‌ఎంగా ఉద్యోగోన్నతి లభించింది. నేటి యువత ఎక్కువగా టీవీలు, సెల్‌ఫోన్లకు, సోషియల్ మీడియాకు బానిసలుగా మారుతున్నారు. ఇది సరైంది కాదు. మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతికతను అందిపుచ్చుకోవాలి. కానీ అవసరం మేరకే ఉపయోగించుకోవాలి.

మార్చి 8 ఒక చారిత్రాత్మక ప్రాధాన్యత గల రోజు. పది గంటల పనిదినాల కోసం, పురుషులతో సమానమైన వేతనాల కోసం పశ్చిమ పెన్సిల్వేనియాలోని ఒక బట్టల మిల్లులో సమ్మె ప్రారంభమయ్యింది. ఈ పోరాటంలో 5 వేల మంది పాల్గొన్నారు. ఇది ఇతర ప్రాంతాలకూ విస్తరించింది. చివరకు 1857, మార్చి 8న ఈ సమ్మె విజయవంతమైంది. అందుకే ఆ రోజున అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించుకున్నాం.

సేవకు మరోరూపం స్త్రీ

ప్రభావతి, అసిస్టెంట్ డైరెక్టర్ (నర్సింగ్), స్విమ్స్



సేవకు మరో రూపం స్త్రీ. సేవాగుణంలో ఆమెకు ఆమే సాటి. ప్రతి మగాడి విజయం వెనుక ఆడది ఉంటుంది. తల్లిగా, చెల్లిగా, కూతురుగా, అవ్వగా ఆఖరికి స్నేహితురాలుగా మగవాళ్లకు అన్నిట్లో సహాయ సహకారాలు అందిస్తుంటారు. సమాజానికి తనవంతు సేవ చేయాలనే ఆశతో నర్సింగ్ వృత్తిలోకి వచ్చాను. అనారోగ్యంతో ఆసుపత్రులో ఉన్న రోగులకు సపర్యాలు చేసి, వారు తిరిగి ఆరోగ్యవంతులుగా మారి ఇంటికెళ్లేటప్పుడు కృతజ్ఞత భావంతో వారు మావైపు చూసే చూపు ఆత్మసంతృప్తిని ఇస్తోంది. ప్రస్తుత ఆధునిక యుగంలో, బంధాలు మరుస్తున్న తరుణంలో ప్రతి స్త్రీ తన బిడ్డలకు మానవీయ విలువలను నేర్పుతూ సమాజానికి మంచి పౌరులను అందించేందుకు కృషి చేయాలి. ఎవ్వరో వస్తారు ఏదో చేస్తారని అనుకోవద్దు. అన్ని మనమే చేయాలి. అందుకు ప్రతి ఒక్కరూ సన్నిద్ధం అయితే సమాజాభివృద్ధి తథ్యం.

చదువే సమాజాన్ని మారుస్తుంది

డాక్టరు పటేల్ సుధారాణి, ప్రిన్సిపాల్, నర్సింగ్ కళాశాల స్విమ్స్



రోగులకు సేవ చేయడమే ప్రధాన ధ్యేయంగా పెట్టుకుని నర్సింగ్ పూర్తి చేసి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా కొనసాగుతున్నాను. లక్ష్మీ సరసమ్మ, విరుపాక్షప్పలకు చివరి పదో సంతానంగా అనంతపురం జిల్లా ఉరవకొండలో జన్మించాను. తండ్రి వృత్తి మునసబు కావడంతో పిల్లలను గారాభంగా పెంచినా, విద్య అనేది ప్రతి ఒక్కరికీ అవసరమని, చదువే సమాజాన్ని మారుస్తుందని గాఢంగా నమ్మిన మా నాన్న పిల్లలందరికి మంచి చదువు కోసం తపన పడ్డారు. మనం చేసే వృత్తి పది మందికి ఉపయోగపడాలనే నాన్నగారి మాటలు నాలో ఆలోచింప చేశాయి. కోవిడ్ సమయంలో ప్రపంచ వ్యాప్తంగా బాధితులకు వైద్యసేవలు ఇవ్వడంలో నర్సుల పాత్ర మరవలేనిది.

మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

డాక్టరు జె.కావ్య, ఎండోక్రియానాలజి, శ్రీచరిత్ హాస్పిటల్, తిరుపతి



మహిళలు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. ఒక పక్క ఇల్లు చక్కదిద్దుకుంటూ, మరో పక్క వృత్తికి న్యాయం చేస్తూ మల్టీబాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఒక పక్క పురుషాహంకార ప్రపంచంలో ఉంటూ అనేక అవమానాలను అనుభవిస్తూ, చదువుకు ప్రాధాన్యత ఇస్తున్నారు. సమాజాన్ని మార్చే శక్తి చదువుకే ఉంది. ఇంటిలో వారి ప్రోత్సాహంతో వైద్యవృత్తిని అభ్యసించి వైద్యురాలిగా స్థిరపడ్డాను. వేలాది మందికి ఆరోగ్య పరంగా వచ్చే సమస్యలను నివారించడంలో నా శక్తిమేరకు కృషి చేస్తున్నాను. అన్ని రంగాల్లో రాణించే మహిళలు వారి ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చూపడం సరైనది కాదు. మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి.

ఉన్న చట్టాలను అమలు చేయాలి

జెబి షీలా, పారామెడికల్, క్షీరసముద్రం

సమాజంలో స్త్రీ పురుషులిద్దరూ సమానమే. మహిళలను అరాచకశక్తుల నుంచి కాపాడేందుకు అనేక చట్టాలు చేశారు సంతోషమే. కానీ అవేవీ అమలు కావడం లేదు. మహిళలను ఉద్ధరిస్తామని గొప్పలు చెప్పుకుంటూ రకరకాల పేర్లతో సంక్షేమాలను ఇస్తున్నట్లు ప్రకటనలు చేస్తున్నారు. కానీ అవేవి అర్హలైన వారికి అందుతున్న పాపాన పోలేదు. మహిళలు అనేక అవమానాలు దిగమింగి అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. వారికి సరైన చేయూత, భరోసా, మానసిక ధైర్యాన్ని అందించడం తోటివారి బాధ్యత. ఆర్థికంగా ఆదుకోకపోయినా పర్వాలేదు. మహిళను అవమానాలకు గురి చేయకపోతే అదే పదివేలు.

నిర్ణయాధికారం ఉండాలి

ఉమా అజయ్, కార్పొరేటర్, తిరుపతి రెండో డివిజన్



మహిళలకు నిర్ణయాధికారం వచ్చినప్పుడే సమాన గుర్తింపు వస్తుంది. మహిళలను పురుషులతో సమానంగా గుర్తించాలి. హక్కులు, విలువలు, రక్షణ, చట్టాల గురించి అవగాహన కల్పించాలి. పాఠశాల స్థాయి నుంచే శిక్షణ ఇవ్వాలి. బిఎస్‌సి చదువుకున్న నాకు తల్లిదండ్రుల నుంచి, భర్త అజయ్‌కుమార్ నుంచి ప్రోత్సాహం లభించింది. ఆడవాళ్లు ఇంటికే పరిమితం కాకూడదని ధైర్యాన్ని నింపి రాజకీయాల్లోకి తీసుకొచ్చారు. నా భర్త అండతో కార్పొరేటర్ స్థాయికి ఎదిగాను. డివిజన్‌లోని అనేక సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాను.

పిల్లల ఎదుగుదల్లో అంగన్‌వాడీల పాత్ర కీలకం

వాణిశ్రీ, జిల్లా కార్యదర్శి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, చిత్తూరు



పిల్లలు చదువుకునే వయస్సు వచ్చీరాగానే తల్లిదండ్రులు వారి ఊరిలోని అంగన్‌వాడీల్లో చేర్పిస్తారు. అక్కడ నుంచి వారికి అన్నీ అంగన్‌వాడీలే. పిల్లల ఎదుగుదలకు అంగన్‌వాడీల పాత్ర చాలా కీలకం. ఆ దశలో సరైన మార్గాన్ని చూపించాల్సిన బాధ్యత కూడా వారిపైనే ఉంది. పిల్లలకు ఓనామాలు దిద్దడం దగ్గర నుంచి, విలువలను నేర్పించడం, మంచి చెడ్డల గురించి తెలియజేయడం కూడా ఆ దశలోనే ప్రారంభమవుతుంది. పిల్లలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న అంగన్‌వాడీలు, హెల్పర్ల సేవలను కొనియాడాల్సింది పోయి. నేటి ప్రభుత్వాలు వారికి పని ఒత్తిడి పెంచుతూ, మానసిక, శారిరక ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదు.

మదర్ థెరిసా స్ఫూర్తితో వైద్యసేవ

డాక్టరు కె.మాధవి, ప్రిన్సిపాల్, ఫిజియోథెరపి కళాశాల, స్విమ్స్



నిస్వార్థసేవకు నిదర్శనమైన విశ్వమాత మదర్‌థెరిసాను స్ఫూర్తిగా తీసుకుని, తండ్రి ఆశయాలను నెరవేర్చేందుకు వైద్యసేవను లక్ష్యంగా చేసుకున్నా. వైద్య రంగంలో ప్రవేశించేందుకు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం మరువలేనిది. రాష్ట్రంలో ఫిజియోథెరపీకి మంచి గుర్తింపు ఉంది. దాన్ని విస్తరింపజేయడంలో నాకు అవకాశం లభించడం ఎంతో సంతోషకరం. ఫిజియోథెరపీలో ఫెలోషిప్ అవార్డు తీసుకున్న తొలి మహిళా నేనే కావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. వైద్య సేవలను గుర్తించి రాజమండ్రిలో సస్వతంత్ర్య వైద్య కళాశాల జీవిఎల్ ట్రస్టు అచీవ్‌మెంట్ అవార్డు సైతం అందజేసింది. అనేక సంవత్సరాలుగా స్విమ్స్ ఫిజియోథెరపీ ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాను. ఆరోగ్యం కోసం రోజూ గంటసేపైనా యోగా, మెడిటేషన్ చేయాలి.

హక్కుల కోసం నినదిద్దాం

పి.సాయిలక్ష్మి, ఐద్వా జిల్లా కార్యదర్శి



మహిళలు హక్కుల కోసం నినదించాలి. గృహహింస నిరోధక చట్టం, లైంగిక నేరాల నుంచి పిల్లల్ని కాపాడటం, నిర్భయ, బాల్య వివాహ నిరోధక చట్టం, వరకట్న నిషేధ చట్టం, ఆస్తిలో హక్కు తదితర చట్టాలన్నీ ఉన్నాయి. అయితే అవి బాధిత మహిళల దరి చేరడం లేదు. హక్కుల కోసం మహిళలు నినదించి సాధించుకోవాలి. నేటికీ మహిళలు రెండో తరగతివారుగానే ఉంటున్నారు. గృహహింస, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులకు గురవుతున్నారు. ఈ రోజుల్లో ప్రయివేట్ సంస్థల్లో మెటర్నిటీ సెలవు కోసం పోరాడాల్సిన అవసరం ఉంది.

రాజకీయాల్లోనూ రాణిస్తున్నాం

జల్లి వీరమ్మ, సర్పంచ్, శెట్టిపల్లి పంచాయతీ



మహిళలు రాజకీయాల్లోనూ రాణిస్తున్నారు. వార్డు మెంబరు నుంచి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, జడ్పీచైర్మన్లు, ఎంఎల్ఏ, ఎంపిలు, మంత్రులుగా. ముఖ్యమంత్రులుగా రాణిస్తున్నారు. ఆఖరికి దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా కూడా మహిళలు సేవలందిస్తున్నారు. అలాంటి వారి స్ఫూర్తితో నేను శెట్టిపల్లి పంచాయతీ సర్పంచిగా పోటీ చేసి గెలుపొందాను. ఈ పంచాయతీకి మొదటి మహిళా సర్పంచిగా సేవలందిస్తున్నాను. గ్రామ ప్రజలు, అధికారులు, ఎంఎల్ఏ భూమన కరుణాకర్‌రెడ్డి, డిప్యూటీ మేయరు భూమన అభినయ్‌రెడ్డి సహకారాలతో పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేసి, ఆదర్శంగా నిలుపుతాం.

సావిత్రి భాయి ఆదర్శం


శ్రీదేవి, ప్రిన్సిపాల్, కాసాగార్డెన్, శ్రీకాళహస్తి

నేటి సమాజంలో మహిళలు 'సావిత్రిభాయి పూలే'లా వుండాలి. ఏ రంగంలోనైనా మొదటి అడుగు వేయడానికి ధైర్యం కావాలి. అలా ధైర్యం చేసి మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పనిచేసి స్త్రీ విద్య, స్త్రీ, పురుష సమానత్వంపై పోరాడిన సావిత్రి భాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి. ముఖ్యంగా నేటితరం మహిళలకు పురుషులతో పాటు సమాన విజయావకాశాలను దక్కించుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. వాటిని రెండు చేతులా అందిపుచ్చుకుని ధైర్యంగా ముందుకు సాగాలి.

ఉద్యోగంలో ఆత్మ సంతృప్తి

జరీనా, తహశీల్దార్, శ్రీకాళహస్తి

కుటుంబ బాధ్యతలు ఎన్ని ఉన్నా ఉద్యోగ జీవితం సంతప్తిగా ఉంది. గతంలో కుటుంబంతో పాటు ఉద్యోగ జీవితాన్ని నెట్టుకొచ్చే మహిళల సంఖ్య చాలా తక్కువ. అయితే నేడు పరిస్థితులు మారాయి. ఎంతోమంది పోరాట యోధుల మూలాన మహిళలు స్త్రీ సమానత్వ హక్కులను పొందగల్గుతున్నారు. పురుషులతో సమానంగా ఉద్యోగావకాశాలు పొందగల్గుతున్నారు. అందులో నేనో మహిళగా నిలిచినందుకు గర్విస్తున్నాను. మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలుగుతారు. అప్పుడే మహిళా సాధికారితానేది సాధ్యం..



ఆడపిల్లలకు విద్య అవసరం

విద్య ద్వారానే ఆర్థికాభివృద్ధి : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలో జ్యోతిరావుపూలే భవన్ డిఆర్‌డిఎ సమావేశ మందిరంలో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కలెక్టర్ మాట్లాడుతూ ముందస్తుగా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

మనిషికి జన్మను ఇచ్చే శక్తి ఒక మహిళకే ఉందని, మహిళలను గౌరవించడం మన సంస్కృతి అని తెలిపారు. మన దేశంలోని కుటుంబవ్యవస్థలో మహిళ ప్రముఖ పాత్రను పోషిస్తుందని, కుటుంబ అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తుందన్నారు. మహిళల శక్తి సామర్థ్యాలను వారి కుటుంబ అభివద్ధికే కాకుండా సమాజ అభివద్ధికి తోడ్పాటు అయ్యేలా కషిచేయాలన్నారు. ఇలాంటి మహిళలు ఆర్థికంగా అభివద్ధి చెందేందుకు మనరాష్ట్రంలో ఏర్పాటైన స్వయం సహాయక సంఘాలు వీటి అభివద్ధి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా కలదనన్నారు. సంక్షేమ పథకాలను మహిళల పేరుమీదనే అందించడం జరుగుతున్నదని అన్నారు. పురుషులకు ధీటుగా మహిళలు అన్నిరంగాలలో రాణిస్తున్నారని, ఒకప్పుడు సైన్యంలో కొన్ని విభాగాలలో మాత్రమే పరిమితమైన మహిళలు ప్రస్తుతం సాయుధ దళాలలో కూడా విధులు నిర్వర్తిస్తున్నారని ఇలా అన్ని రంగాలలో తమకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకున్నారన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురాగలమని, ఆడపిల్లలకు చదువు ఎంతో అవసరమని, ఆడ, మగ అనే వ్యత్యాసం


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

చూపించకుండా పిల్లలు ఇద్దరినీ సమానంగా చూడాలని తెలిపారు. జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మన దేశ సంస్కృతి సాంప్రదాయంలో మహిళలకు ప్రత్యేక స్థానం కలదని, పురాతన కాలం నుండి స్త్రీలను గౌరవించడం జరుగుతున్నదని మహిళలు అని రంగాలలో రాణిస్తున్నారని స్వయం సహాయక సంఘాల మహిళలు మరింత అభివద్ధి చెందాలని తెలిపారు. డిఆర్‌డిఏ పిడి తులసి మాట్లాడుతూ మహిళలకు కుటుంబ బాధ్యతతో పాటు పిల్లలసంరక్షణ, ఇతర బాధ్యతలు నిర్వర్తించడం జరుగుతున్నదని, ఇలా ప్రతి అంశంలో మహిళ కీలకంగా మారిందని, ప్రపంచం మొత్తం మహిళల అభివద్ధి వైపు చూస్తోందనన్నారు. ఐసిడిఎస్ పిడి నాగశైలజ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యవంతులుగా ఉంటూ వారి కుటుంబాన్ని మొత్తం ఆరోగ్యంగా ఉండేలా చూసుకునేందుకు, బాల్య వివాహాలను అరి కట్టేందుకు కషిచేయాలని తెలిపారు.

ఎల్‌డిఎం శేషగిరిరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో గల స్వయం సహాయకసంఘాల మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివద్ధి దిశలో కలవని 30 సంవత్సరాల క్రితం స్వయం సహాయకసంఘాల మహిళలకు బ్యాంకులలో ఖాతాలు తెరిచేందుకు కూడా బ్యాంకులు నిరాకరించే పరిస్థితి ఉండేదని, ఆ పరిస్థితి నుంచి నేడు ఒక సంఘానికి రూ.20లక్షల దాకా రుణాలు మంజూరు చేసే స్థాయికి మహిళలు చేరుకున్నారని తెలిపారు.

అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హిమబిందు మాట్లాడుతూ మహిళలు నేడు అన్నిరంగాలలో రాణిస్తున్నప్పటికీ, మహిళలకు రాజ్యాంగం ద్వారా పొందిన హక్కులు, చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం కలదని, ప్రతి తల్లి మగపిల్లలను నైతిక విలువలతో పెంచాల్సిన అవసరం ఉందన్నారు. స్వయం సహాయక సంఘాలలో ఉత్తమ ప్రతిభకనబరిచిన సిడిపిఓలకు, సూపర్వైజర్లకు, అంగన్వాడీ వర్కర్లకు, సమాఖ్యలకు, విఓలకు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా మేమెంటోలను అందించారు. అలాగే జిల్లా యంత్రాంగం తరపున మహిళా జిల్లా అధికారులను జెడ్పీ సీఈఓ, ఎల్డీఎం సన్మానించారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని రాజ్యలక్ష్మి, డిసిఓ (గురుకుల పాఠశాల) జయభారతి, సిడిపిఓ ఉమాదేవి డిఐపిఆర్ఓ పద్మజ ఎపిడిమాలజిస్ట్ శ్రీవాణి, సిడిపిఓలు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి
స్వయం సహాయ సంఘాలకు డిఆర్‌డిఎ చేయూత

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్:

మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో గ్రామీణాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయబడింది. ఇందు కోసం గ్రామీణ ప్రాంతాల్లో నిశించే మహిళలను సంఘాలుగా ఏర్పాటు చేసి పొదుపు చేయడం అవాటు చేస్తున్నాం. ప్రతి మహిళా స్వయం సహాయ సంఘంలో ఉండాలనే లక్ష్యంతో పనిచేయడం జరుగుతోంది. ఇందు కోసం డిఆర్‌డిఎ నుండీ సంఘాలు ఏర్పాటు, బ్యాంకు రుణాలు, మహిళాచట్టాలపై అవగాహన, గృహహింసకు వ్యతిరేకంగా పోరాటం, బాలికల హక్కులు తెలియజేసేందుకు గ్రామీణావృద్ధి సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది మహిళలకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందిచండంతో పాటు తోడుగా నిలుస్తున్నారు.

స్వయం సహాయసంఘాల ఏర్పాటు, బ్యాంకు రుణాల మంజూరు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ రాష్ట్రంలోనే మొదటిస్థానంలో ఉంది. ఇతర జిల్లాకు ఆదర్శంగా చిత్తూరు జిల్లా మహిళలు పొదుపు, బ్యాంకు రుణాలు, స్వయం ఉపాధిలో ఇతర జిల్లాల మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారు. గతంలో ప్రభుత్వం నుండీ బ్యాంకు ఋణం తక్కువగా ఇచ్చేవారు ప్రస్తుతం అది రూ.20 లక్షల వరకు తీసుకొనే అవకాశముంది. అలాగే పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే మహిళలకు కోటి రూపాయల వరకు రుణం తీసుకొవచ్చు 30శాతం సబ్సిడీ అందిస్తున్నాం. మన జిల్లాలో స్వయం ఉపాధి పొందేందుకు అనేక మందిలు మహిళలు ముందుకు వచ్చారు. చిన్నచిన్న యూనిట్లు ఏర్పాటు చేసుకొని భార్యభర్తలు కష్టపడి ఉపాధి పొందుతున్నారు. ఇలాంటి వారి అనుభవాలను తీసుకొని మిగిలిన స్వయం సహయ సంఘాల్లోని మహిళలు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి. అలాగే బల్క్‌మిల్క్ సెంటర్లు పూర్తిగా స్వయం సహాయ సంఘాల నేతృత్వంలోనే నడుస్తున్నాయి.

స్త్రీ పురుషుల మధ్య ఆర్థిక అసమానతలు తొలగాలంటే స్త్రీ కూడా స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించినప్పుడే సాధ్యం. ఇందుకోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోంది. ముఖ్యంగా మన రాష్ట్రప్రభుత్వం స్వయం సహాయక సంఘాల విషయంతో ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటోంది. బ్యాంకు రుణం, సున్నావటి, చేయూత వంటి పథకాలు అమలు చేస్తోంది. అంతేకాకుండా మహిళలే పత్రిక నడపడం మన జిల్లా మహిళలకే ఆ ఘనత దక్కింది. నవోదయం అనే పత్రిక నిరంతరాయంగా నడుస్తోంది. ఇందులో మహిళలకు సంబంధించిన అనేక అంశాలతో పాటు మహిళా, బాలికా చట్టాలు, స్వయం ఉపాధి పొందుతున్న మహిళల మనోగతాలు తెలియజేస్తున్నాం. ప్రతి మహిళా కచ్చితంగా ఎదో ఒక సంఘంలో ఉంటూ పొదుపును అవచ్చుకోవాలి. ఆర్థికంగా వెనకబడ్డ మహిళలు బ్యాంకుల ద్వారా అందించే రుణాలను పొంది స్వయం ఉపాధిని ఏర్పాటు చేసుకోవాలి. మహిళల్లో స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు తరువాత మార్పు అనేది స్పష్టంగా కనిపిస్తోంది. స్త్రీ తక్కువ అనే భావన పోయింది. కొందరు పురుషుల కంటే ఎక్కువగా ఆదాయం పొందుతున్నారు. పిల్లల చదువులు, కుటుంబ పోషణ చూసుకుంటున్నారు. స్వయంసహాయ సంఘాలను కోఆర్డినేట్ చేసేందుకు జిల్లాస్థాయిలో సమాఖ్య ఏర్పాటుతో పాటు మండల సమాఖ్యలున్నాయి. జమా ఖర్చులు ఎప్పటికప్పుడు ఆడిట్ చేయడం జరుగుతోంది. ప్రతి మండల కేంద్రంలో స్వయంశక్తి భవనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి మహిళా స్వయం శక్తితో ఎదగాలనే లక్ష్యంతో గ్రామీణాభివృద్ధి సంస్థ మహిళలకు చేయూతనందిస్తూ అండగా నిలుస్తోంది.


తులసీ, గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ (పిడి) చిత్తూరు

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి: కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

మహిళలు అన్ని రంగాల్లో రాణించడంతో వలన ఆర్థికంగా ఎదగడంతోపాటు పురుషులతో సమానంగా అవకాశాలు లభిస్తాయి. స్వాతంత్ర్యం వచ్చాక మహిళా సాధికారిత కోసం ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేశాయి. పురుషులతో సమానంగా ఎదిగేలా అనేక అవకాశాలు వచ్చాయి. వాటిని అందిపుచ్చుకొని సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధించాలని చిత్తూరు నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళా అభివృద్ధిపై ప్రజాశక్తితో ప్రత్యేక కథనం.

నేటి సమాజంలో మహిళలు అనేక సవాళ్ళు ఎదుర్కొవాల్సి వస్తోంది. స్త్రీ, పురుషులు సమానమంటున్నా ఎక్కడో స్త్రీల తక్కువనే భావం, పుషాధిక్యత నేటికీ కనిపిస్తోంది. స్త్రీలు ఎక్కడ గౌరవించబడతారో... ఆ సమాజం బాగుంటుంది. అర్థరాత్రి స్త్రీ ఒంటరిగా భయం బెరుగు లేకుండా తిరిగినప్పుడే సంపూర్ణ స్వాతంత్ర్యం సిద్ధించిన్నట్లుగా బాపుజీ కళలు కన్నారు. మహిళలు, బాలికలకు ఉన్న చట్టాలు, హక్కులను వారు తెలుసుకోవాలి. సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొని ముందుకు సాగాలి. ప్రభుత్వాలు అందిస్తున్న ఆర్థిక చేయూతతో స్త్రీలు కూడా ఆర్థికాభివృద్ధి సాధించడం ద్వారా స్వతంత్ర్యంగా జీవించగలుగుతారనే విషయాన్ని గుర్తించాలి. నేటి యువతులు క్షణికావేశాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. జీవితం అనేది గొప్పవరం తల్లిదండ్రులకు శోకాణ్ని మిగిల్చేలా ప్రవర్తించడం మంచిది కాదనే విషయాన్ని గుర్తించుకోవాలి. స్త్రీ, పురుషులు సమానమే అంటూ నేడు అన్ని రంగాల్లో స్త్రీలు, పురుషులతో సమానంగా రాణిస్తున్నారు. స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్‌తో ప్రజాప్రతినిధులు ఎన్నికై మంచి పరిపాలన అందిస్తున్నారు. క్రిందిస్థాయి ఉద్యోగుల నుంచీ జిల్లా స్థాయి అధికారులుగా ఉత్తమ సేవలందిస్తున్నారు. ఉద్యోగం, అంసంఘటిత రంగాల్లో పనిచేసే మహిళకు పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుంది భర్త సహకారం ఎంతో అవసరం. ఒక్కప్పుడు వంటి ఇంటికే పరిమితమైన మహిళ నేడు అన్నిరంగాల్లో రాణిస్తున్నారు. పురుషులు సహాయసహకారాలు అందించి పురోభివృద్ధి సహకరించినప్పుడే మహిళా దినోత్సవాలు ఉద్దేశం నెరవేరుతుంది.


డాక్టర్ జె.అరుణ
చిత్తూరు మున్సిపల్ నగర కమిషనర్

ఆడ బిడ్డలను రక్షించుకుందాం

మానన మనుగడను కాపాడుకుందాం : డాక్టర్ జానకీ రావు

ప్రజాశక్తి- పులిచెర్ల: ఆడబిడ్డను రక్షించుకోవడం ద్వారా మానవ మనుగడను కాపాడుకుంమని కల్లూరు ప్రాథమిక వైద్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ జానకీరావు తెలిపారు. మంగళవారం పిహెచ్‌సి పరిధిలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 111వ మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని, ప్రతి మహిళా దినోత్సవంను ఒక్కొక్క అంశంపై జరుపుకోవడం రివాజుగా వస్తోందని అన్నారు. ఈ సంవత్సరం డిజిటల్‌ఆల్ పేరుతో జరుపుకుంటున్నామని తెలిపారు. 2011 జనాబా లెక్కల ప్రకారం1000 మంది పురుషులకు 931 మంది మహిళలు ఉన్నారని, లింగబేధాన్ని రూపుమాపాల్సిన అవసరం ఉందని, దీనిపై అవగాహన కల్పించారు. స్త్రీలకు వ్యాధులపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.



గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



ప్రజాశక్తి-పాలసముద్రం: మండల పరిధిలోని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఎంపీపీ శ్యామల, పిహెచ్ ఛైర్మన్ శివ ప్రకాష్ రాజు తెలిపారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, గ్రీన్ అంబాసిడర్లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపీపీ శ్యామల శివ ప్రకాష్ రాజు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి, ఆరోగ్య సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లు వారికి కేటాయించిన గ్రామాల్లో పర్యటించి వర్షపు నీటిని తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు. దోమలు నివారించడానికి సాయంత్రం మలాథిన్ మందులు పిచికారి చేయాలని సూచించారు. గ్రామాల్లో గహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి రమేష్, పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చన



ప్రజాశక్తి-కార్వేటినగరం: మండల పరిధిలోని సురేంద్రనగరంలో వెలిసిన వరద వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో ఆంధ్ర ప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య ఉమ్మడి చిత్తూరు జిల్లా వారి ఆధ్వర్యంలో మంగళవారం సామూహిక శ్రీకుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ జయంతి, లోక క్షేమం కోరి శ్రీలక్ష్మి కుంకుమార్చన కార్యక్రమాన్ని శ్రీనివాసుని అనుగ్రహంతో నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం ఆలయంలో వరద వెంకటేశ్వర స్వామి మూల విరాట్ విగ్రహాలకు ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివార్లను పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం వేద పండితులు వేద మంత్రాలతో ముత్తైదువులతో కుంకుమార్చన చేపట్టారు. ముందుగా విఘ్నేశ్వర పూజతో ప్రారంభించి, మధ్యాహ్నం శ్రీలక్ష్మి సహస్రనామం, సాత్తుమొర, చతుర్వేద పారాయణం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులను ఆకట్టుకునేట్టు భజన, కోలాటాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాసకళ్యాణ్, పుత్తూరు, నగిరి బ్రాహ్మణ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా నలగొండరాయుని బ్రహ్మోత్సవాలు



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: అలివేలు మంగమ్మ, పద్మావతమ్మ సతీ సమేత నలగొండరాయ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం పౌర్ణమి సందర్భంగా సుప్రభాత సేవ, అభిషేకం, కలశారాధన హోమం, రథోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారిని కడప నాథం పుర వీధులలో రథోత్సవ వేడుకను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి విచ్చేసిన శాశ్వత చందాదారులకు, విలేకరులకు, గుడిధర్మకర్త మురళి స్వామి అధ్యక్షతన ముందుగా కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం వారికి స్వామివారి లడ్డూ ప్రసాదం అందజేశారు. భక్తులకు అన్నదానం చేశారు. అనంతరం గుడిధర్మకర్త మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ వరకు ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలో

సూక్ష్మ పరిశీలకుల పాత్ర ప్రధానం



ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్షిస్తున్న ఎన్నికల పరిశీలకులు శ్రీధర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసనమండలి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా జరిపేందుకు ప్రత్యేకదష్టి సారించాలని ఎన్నికల పరిశీలకులు కోన శశిధర్, ఎస్‌హెచ్ కాటమనేని భాస్కర్‌లు సూక్ష్మ పరిశీలకులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, కౌంటింగ్ నిర్వహణలో పాల్గొనే సూక్ష్మ పరిశీలకులకు శిక్షణా కార్యక్రమంలో కోన శశిధర్, కాటమనేని భాస్కర్, జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఎం.హరి నారాయణన్‌తో కలిసి పాల్గొన్నారు. కోన శశిధర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ అనేది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యత అన్నారు. కేంద్ర ప్రభుత్వ పలు బ్యాంకు అధికారులను సూక్ష్మపరిశీలకులుగా నియమించడం జరుగుతుందని, సూక్ష్మపరిశీలకులుగా నియామకం కాబడ్డవారు వారికి కేటాయించిన విధులను ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి తూచా తప్పక పాటించాలని తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో సూక్ష్మ పరిశీలకుల విధులపై అవగాహన కల్పించడం జరుగుతుందని అర్థం చేసుకొని సజావుగా ఎన్నికల విధులు నిర్వర్తించాలన్నారు. ఎన్నికల విధులకు కేటాయింపబడిన అధికారులకు ఎటువంటి మినహాయింపులు ఉండవని తెలిపారు. సూక్ష్మ పరిశీలకుల నివేదికలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రిసైడింగ్ అధికారితో సమన్వయం చేసుకొని నివేదిక ఇవ్వాలన్నారు. కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ సూక్ష్మ పరిశీలకులు ఈనెల 12న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ సామాగ్రిని తీసుకొని వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లడం జరుగుతుందని వారితో పాటు సూక్ష్మ పరిశీలకులు వెళ్లి రాత్రి బస చేయాల్సి ఉంటుందన్నారు. పోలింగ్ రోజైన 13న పోలింగ్ ప్రక్రియకు ఉదయం 6 గంటలకు హాజరై, 7 గంటలకు పిఓ పోలింగ్ ఏజెంట్లకు పాసులు ఇస్తారని, 7.30 గంటలకు బ్యాలెట్ బాక్సులను పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో సీల్‌వేసి పోలింగ్ నిర్వహణకు సిద్ధం చేస్తారని, 7.58 గంటలకు పిఓ ఎన్నికల డిక్లరేషన్ చదివి, 8గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభించి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్‌లో సీల్‌చేసి వారి సంతకాలను తీసుకోవాలన్నారు. ఈమొత్తం ప్రక్రియను సూక్ష్మ పరిశీలకులు పరిశీలించి అన్ని అంశాలను నివేదిక రూపంలో నమోదు చేయాలని తెలిపారు. ఈనివేదికను షీల్డ్ కవర్‌లో రిసెప్షన్ సెంటర్ వద్ద అందించాల్సి ఉంటుందన్నారు. రిటైర్డ్ ఏజెసి, మాస్టర్ ట్రైనర్ విఆర్. చంద్రమౌళి సూక్ష్మ పరిశీలకుల సందేహాలను నివత్తి చేశారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, మ్యాన్‌పవర్ నోడల్ అధికారి, జెడ్పిసిఈఓ ప్రభాకర్ రెడ్డి, సమగ్రశిక్ష ఏపీసీ వెంకటరమణారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన అవకాశాలే లక్ష్యం



ప్రజాశక్తి-కోట: విద్యార్థులు ఉన్నతమైన కార్యక్రమాల్లో పాల్గొనడంతో మెరుగైన అవకాశాలు పొందవచ్చని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి. విజయకుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కోట మండలం విద్యానగర్ గ్రామంలోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో గ్నోసిస్-2023 నిర్వహించారు. కార్యక్రమానికి 75 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గ్నోసిస్ కన్వీనర్ డా ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ మన కళాశాలలో విద్యార్థులు భవిష్యత్తు ఆలోచనలతో ఐఎస్‌ఈటీఈ స్టూడెంట్ చాప్టర్‌ను 1999 లోనే ప్రారంభించారని తెలిపారు. విద్యార్థులు గ్రీష్మ, యశస్విని,(శీలక్ష్మి, మనోజ్ఞ, హేమానందితా, లక్ష్మి ప్రియా, భారతి, భరద్వాజ్, చాణిక్య రాజ్, హర్షిత, సాయి కష్ణ బహుమతులు గెలుపొందారని తెలిపారు.

ఎస్వీయూలో న్యాక్ పీర్ బృందం పర్యటన



ఆడిటోరియంలో విద్యార్థులు ప్రదర్శన చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం న్యాక్ పీర్ కమిటీకి మంగళవారం ఘన స్వాగతం పలికింది. ఉదయం 9.30 నుంచి షెడ్యూల్ ప్రకారం విసి ఛాంబర్లో ప్రిన్సిపాల్స్ , డీన్ల సమక్షంలో న్యాక్ కమిటీ మెంబర్లకు పవర్ పాయింట్ ద్వారా విసి రాజారెడ్డి విశ్వవిద్యాలయ ప్రగతిని వివరించారు. ఎస్వీయూ సెనేట్ హాల్లో శాఖాధిపతుల , పాఠ్యప్రణాళికా మండలి ఛైర్మన్లతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. న్యాక్ కమిటీ మెంబర్లు మూడు టీమ్స్ గా ఏర్పడి సైన్స్ , ఆర్ట్స్ ,కామర్స్ , ఇంజనీరింగ్ విభాగాలను సందర్శించారు.ప్రతి అంశంపైన శాఖలను ప్రశ్నించి వివరాలు తెలుసుకుంటున్నారు. విశ్వవిద్యాలయాన్ని విహంగవీక్షణ ద్వారా వివిధ బిల్డింగ్స్ ను చూశారు.శ్రీనివాస

ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపి భారీగా దొంగ ఓట్లు నమోదు



ప్రజాశక్తి-తిరుపతి టౌన్: ఎంఎల్‌సి ఎన్నికలల్లో వైసిపి ప్రభుత్వం భారీగా దొంగ ఓట్లు చేర్పించారని పాలకొల్లు నియోజకవర్గం టిడిపి ఎంఎల్‌ఏ నిమ్మల రాయానాయుడు ఆరోపించారు. మంగళవారం టిడిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిసి గెలవడం కష్టం కాబట్టి చాల నియోజకవవర్గాల్లో భారీగా దొంగ ఓట్లు నమోదు చేశారని, అందుకు అధికార్లు సహకారం ఉందని పేర్కొన్నారు. తిరుపతి నియోజకవర్గంలో 7వేల దొంగ ఓట్లు నమోదు చేయించారని, ఫేక్ డాక్యుమెంట్లతో ఓటు హక్కును పొందారని, డిగ్రీ సర్టిఫికెట్ ను కలర్ జిరాక్స్ చేసి ఫోటో షాప్ లో పేర్లు మార్చి ఓటు హక్కును పొందారన్నారు. ఈసమావేశంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జీ సుగుణమ్మ, టిడిపి సీనియర్ నాయకులు సురాసుధాకరెడ్డి, కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ. శ్రీధరవర్మ, మహేష్‌యాదవ్, బుల్లెట్‌రమణ, బిఎల్ సంజయ్ పాల్గొన్నారు.

సమస్యలపై ప్రశ్నించే వారిని ఎన్నుకోవాలి



ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిని ఎన్నుకోవాలని ప్రజా సంఘ నాయకులు ఆది నారాయణ అన్నారు. మంగళవారం మండల సచివాలయాల్లోని పట్టభద్రులను ఈనెల 13న జరిగే పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి వెంకటేశ్వర్ రెడ్డికి మొదటి ఓటు వేసి ప్రాధాన్యత ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంఘాలు బలపరిచిన వ్యక్తి మీగడ వెంకటేశ్వర రెడ్డి అని అన్నారు. శాసనమండలిలో ప్రభుత్వ, ప్రైవేట్ గళాన్ని వినిపించేందుకు ప్రజల్లో ఉన్న వ్యక్తిని ఎన్నుకోవాలన్నారు. వెంకటేశ్వర రెడ్డి అనునిత్యం ప్రజా సమస్యలపై పోరాట గలాన్ని వినిపించే వ్యక్తి అని, ఆయన్ని గెలిపించి శాసనమండలికి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘ నాయకులు సరిత, వెంకటరమణ, ప్రకాష్, శంకరన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముస్లింల పెద్దల పండుగ

ప్రజాశక్తి-సోమల: షబ్ ఏ బరాత్ పండుగ సందర్భంగా ముస్లింలు మంగళవారం మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఘనంగా పెద్దల పండుగ జరుపుకున్నారు. షబ్ ఏ బరాత్ పండుగ పురస్కరించుకుని ఇళ్లలో ప్రత్యేక వంటలు నిర్వ హించి, మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మధ్యాహ్నం పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ముస్లింల శ్మశాన వాటికలో పెద్దలకు నైవేద్యం సమర్పించారు. సోమల, నంజంపేట, పెద్ద ఉప్పరపల్లి, కందూరు, నవాబుపేట, వంగసాని వారి పల్లి గ్రామాలలో పండుగను జరుపుకున్నారు.

ఘనంగా శ్రీవారి పార్వేట ఉత్సవం



ప్రజాశక్తి- సోమల: ఆవులపల్లిలో వెలిసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు టిటిడి ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అశ్వ వాహనంలో ఊరేగించారు. అనంతరం ఆలయ సమీపంలోని మండపంలో స్వామివారిని కొలువు తీర్చి పార్వేట ఉత్సవం నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొని కార్యక్రమాన్ని తిలకించారు. సాయంత్రం దోపు ఉత్సవాన్ని నిర్వహించారు.

నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలి



ప్రజాశక్తి-సోమల: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్‌వాడీలలో చిన్నారులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని ఎంపీడీవో నాగరాజు సిబ్బందిని కోరారు. మంగళవారం పొదలగుంట పల్లి పంచాయతీలోని ప్రాథమికోన్నత పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి విద్యార్థులతో మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని కచ్చితంగా లబ్ధిదారులకు చేరేలా స్థానిక ప్రజాప్రతినిధులు నిత్యం పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయరాం, ఎంపీటీసీ నాగభూషణం రెడ్డి, పంచాయతీ కార్యదర్శి జయశంకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపి 'అక్రమాల' పర్వం

● సంతకం చేయలేనివారూ పట్టభద్ర ఓటర్లే ● ఒకే చిరునామాతో 36 ఓట్లు ● తిరుపతి జిల్లాలో వేలల్లో 'బోగస్' ఓట్లు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఇది తిరుపతి సిటీలో నెహ్రూనగర్ వైసిపి డివిజన్ కార్యాలయం. బూత్ నంబర్ 232. ఇంటి నంబర్ 4-4-562. పది అడుగుల పొడవు, పది అడుగుల వెడల్పు కూడా లేదు. ఈ చిరునామా పేరుతో 36 మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నట్లు అధికారులు ప్రకటించిన జాబితాలో ఉంది. హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు ఉన్నారు. ఎం.పావని, షేక్ రియాజ్, ఎస్.ఆదనిప్రభు తదితర పేర్లతో 36 ఓట్లు ఉన్నాయి. 583 నుంచి 632 వరకు జాబితాలో ఉంది.

ఈ ఖాళీస్థలం యశోదానగర్‌లోనిది. ఏళ్ల తరబడి ఇక్కడ ఎవరూ నివాసం ఉండటం లేదు. బూత్ నంబర్ 222. పది మంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉన్నట్లు నమోదు చేశారు.

తిరుపతిలోని రాఘవేంద్రనగర్ ఇంటి నంబర్ 700/18. 223 బూత్ నంబర్. ఇద్దరు వృద్ధులు మాత్రమే



వైఎస్ఆర్ కాంగ్రెస్ కార్యాలయం నంబర్‌తో ...



ఖాళీస్థలంలో 36 ఓట్లు

కాపురం ఉంటున్నారు. ఆ ఇంట్లో 20 గ్రాడ్యుయేట్ బోగస్ ఓట్లు నమోదై ఉన్నాయి.

తిరుపతి రూరల్ మండలం శెట్టిపల్లి పంచాయతీలో 10 వార్డులు ఉన్నాయి. ఒక్క వార్డు మెంబర్ కూడా 10 పైన చదువుకోలేదు. అందరూ పట్టభద్రుల ఓటర్లుగా నమోదై ఉన్నారు. తిమ్మినాయుడుపల్లి దళితవాడ, మాదిగవాడల్లో డిగ్రీ చదివినవారు ఆరుగురే ఉన్నారు. అయితే ఇక్కడి వైసిపి నాయకులు 50 మందిని పట్టభద్రుల ఓటర్లుగా నమోదు చేసి ఉన్నారు.

తిరుపతిలోని కొత్తపల్లి 228 బూత్‌లో ఆటోడ్రైవర్లుగా పనిచేస్తున్న కె.రమేష్ అసలేమీ చదువుకోలేదు. జె.బాలాజీ, కె.శేషాద్రి వీరి పరిస్థితి అంతే. 12 మంది చదువుకోనివారిని పట్టభద్ర ఓటర్లుగా చేర్పించారు. అదే బూత్‌లో మరో 48 మంది ఆటోడ్రైవర్లు, బిల్డింగ్ వర్కర్లూ చదువుకోకపోయినా ఓటర్ల జాబితాలో ఉన్నారు.

ఈ విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పదవులే పరమావధిగా ఎంఎల్‌సి ఎన్నికల్లో అక్రమాల పర్వానికి తెరలేపింది. అడ్డదారుల్లో వేలాదిసంఖ్యలో బోగస్ ఓట్లను చేర్పించింది. టిడిపి, వామపక్షాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి దొంగ ఓట్లను బయట పెట్టినప్పటికీ అధికారుల నుంచి స్పందన లేకపోవడం గమనార్హం. తిరుపతి జిల్లావ్యాప్తంగా 86వేల పట్టభద్రుల ఓట్లు,



ఇంటి ఓనర్‌కు తెలియకనే 20 ఓట్ల చేర్పు

ఆరువేల ఉపాధ్యాయ ఓట్లు ఉన్నాయి. ఒక్క తిరుపతిలోనే 26వేల పట్టభద్రుల ఓట్లు ఉంటే అందులో 12వేల ఓట్లు, అంటే సగానికి సగం బోగస్ ఓట్లుగా తేలాయి. తిరుపతిలో యాభై డివిజన్లు ఉండగా ప్రతి కార్పొరేటర్ 300 బోగస్ ఓట్లు చేర్పించారన్నది ప్రతిపక్షాల ఆరోపణ. గ్రాడ్యుయేట్ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తూ గిఫ్ట్‌బాక్సులు, విందులు ఏర్పాటు చేయడం గమనార్హం. ఎంఎల్‌సి ఎన్నికల ప్రచారం ప్రారంభంలో ఆర్‌జెడి ప్రతాప్‌రెడ్డి స్వయానా ఓ కార్పొరేట్ స్కూల్లో సమావేశం ఏర్పాటు చేసి 'ఎన్నికల గిఫ్ట్ బాక్సులు' ఇచ్చారు. తాజాగా ఆర్‌జెడి సతీమణి తిరుపతి బాలాజీ కాలనీలోని ఓ కల్యాణ మండపంలో యూనివర్సిటీ ప్రొఫెసర్లుకు 'విందు' ఏర్పాటు చేయడం గమనార్హం. నిబంధనలు ఉల్లంఘిస్తూ బోగస్ ఓట్లు, విందులు, వినోదాలకు సంబంధించి ఎన్నికల అధికారికి ఫోన్ చేసినా సమాధానం దాటవేయడం గమనార్హం. ఏమైనప్పటికీ అసెంబ్లీ, స్థానిక ఎన్నికల తరహాలోనే బెదిరించి రిగ్గింగ్ వేసుకునేలా అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందస్తు ప్లాన్‌లో భాగమే ఈ బోగస్ ఓట్లు.

ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి



ప్రజాశక్తి-నగరి: ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆర్డీవో సుజన అన్నారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో స్వీప్‌వారు రాజకీయ పార్టీ నాయకులకు ఓటింగ్‌పై అవగాహన కల్పించడానికి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 13న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల నాయకులు సహకారం అందించాలన్నారు. స్వీప్ సిబ్బంది ఓటింగ్ విధానాలపై రాజకీయ పార్టీల నాయకులకు అవగాహన ఏర్పరిచారు. ఓటింగ్‌లో ప్రాధాన్యతా క్రమాన్ని ఎలా గుర్తించాలి, ఎలా ఓటు వేస్తే స్వీకరిస్తారు, ఎలా వేస్తే ఇన్‌వాలిడ్ అవుతుంది అన్న అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో చంద్రమౌళి, స్వీప్ సిబ్బంది, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

టీబీ పేషంట్లకు పౌష్టికాహారం పంపిణీ



ప్రజాశక్తి-నగరి: మున్సిపల్ పరిధి పుదుపేట నార్త్, సత్రవాడ అర్బన్ హెల్త్ సెంటర్‌లలో టీబీ పేషంట్లకు హై ప్రోటీన్ డైట్‌ను అందించారు. మంగళవారం ఆస్పత్రులకు విచ్చేసిన జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు టీబీ పేషంట్లకు పౌష్టి కాహారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మందులతో పాటు మంచి ఆహారం అందిస్తే టీబీ పేషంట్లు కోలుకుంటున్నారన్న ఉద్దేశంతో ప్రధాన మంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ అనే పథకాన్ని ప్రవేశపెట్టి ఆ పథకంలోకి దాతల ప్రమేయాన్ని తీసుకువచ్చారన్నారు. 2025కు టీబీ లేని భారతాన్ని ఏర్పరచాలన్నదే ఈ పథకం ఉద్దేశ్యమన్నారు. పేషంట్లు మందు లతో పాటు మంచి పౌష్టికాహారం తీసుకొని రోగాన్ని నయం చేసుకోవాలన్నారు. మెడికల్ సూపరింటెండెంట్ బాలకష్ణనాయక్, ఆర్‌ఎంవో గోపాల్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

స్త్రీలను పురుషులతో సమానంగా చూడాలి

ప్రజాశక్తి-వెదురుకుప్పం:



స్త్రీల హక్కులు, విద్య, స మానత్వం గురించి చర్చిం చడానికి ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవం జరు పుకుంటు న్నట్లు వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. అనాది గా స్త్రీలకు సమానత్వం లేకపోవ డంతో వారు అన్ని రంగాల్లో వెనుక బడి ఉన్నారన్నారు. ఈ పరిస్థితులు మారితే దేశం, రాష్ట్రం, ప్రపం చం అభివద్ధి చెందుతుందన్నారు. బాయ్ గోపాల్ జోషి పాశ్చాత్య వైద్యంలో పట్టా పొందిన మొట్టమొదటి భారతీయ మహిళా వైద్యురాలని సమాజంలో ప్రతి ఒక్కరూ ఆమెను స్ఫూర్తిదాయ కంగా, మార్గదర్శకు రాలుగా తీసుకోవాలన్నారు. ఆమె జీవిత చరిత్ర విద్యార్థినీ, విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని తెలియజేశారు. మహిళలకు చట్టపరమైన అవగాహన కల్పించి చైతన్యవంతు లను చేయాలి. ప్రతి ఒక తల్లిదండ్రులు బాధ్యతగా ఆడబిడ్డలను చదివించాలి. బాల్యవి వాహాలు చేయరాదు. వారి భవిష్య త్తుకు తల్లిదండ్రులు గట్టి పునాది వేయాలి.

23 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అన్నమయ్య-కడప జిల్లాల్లో సోమవారం రాత్రి 23 ఎర్రచందనం దుంగలు, మూడు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకుని 06 మంది స్మగ్లర్లను అరెస్ట్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపారు. టాస్క్‌ఫోర్స్ ఎస్పీ చక్రవర్తి ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీధర్ అధ్వర్యంలో ఆర్ఐలు కపానంద, చిరంజీవుల బృందాలు సోమవారం కూంబింగ్ చేపట్టాయన్నారు. ఆర్‌ఎస్ఐ ఆలీబాషా బందం అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు, బాలపల్లి ఈస్ట్ ఫారెస్టు బీట్ పరిధిలో కూంబింగ్ చేస్తుండగా, కొంత మంది ఎర్రచందనం దుంగలను మోసుకుని వెళుతున్నారని, వారిని చుట్టుముట్టి ముగ్గురిని పట్టుకున్నామన్నారు. నవీన్ అనే వ్యక్తి పారిపోయా డని, వీరి నుంచి ఒక మోటారు సైకిల్, 11 ఎర్రచందనం దుంగలు లభించాయన్నారు. పట్టుబడిన వారు రైల్వే కోడూరు మండలానికి చెందిన మణికంఠ (28), కోలం వెంకటశేషయ్య (32), కూని వెంకటేశ్వర (21)లుగా గుర్తించామన్నారు. ఆర్‌ఎస్ఐ రాఘవేంద్ర బృందం కడప జిల్లా ముత్తుకూరు ఫారెస్ట్ బీట్ పరిధిలో పాతూరుకుంట సమీపంలో కొంతమంది వ్యక్తులు మోటారు సైకిళ్లను కలిగి ఉండి అనుమానాస్పదంగా కనిపించడానికి ప్రయత్నిస్తే పారిపోవడానికి ప్రయత్నం చేస్తుండగా పట్టుకొని వారి సమీపంలో దాచి ఉంచిన



ఎర్రచందనం డంప్‌ను కనుగొన్నామన్నారు. అక్కడ 12ఎర్రచందనం దుంగలు లభించాయన్నారు. వీరిని అట్లూరు మండలానికి చెందిన అన్నపు నరసింహులు(39), డబ్బుగోడ్డు లక్ష్మీ నరసయ్య (47), గొర్లరాము (45)లుగా గుర్తించామన్నారు. వీరి నుంచి రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నా మన్నారు. ఈ ఘటనపై తిరుపతి టాస్క్‌ఫోర్స్ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేశారు. రెండు కేసులను సీఐలు చంద్రశేఖర్, బాలకష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

అమృత్ సరోవర్ చెరువు పరిశీలన



ప్రజాశక్తి-నగరి: మండలంలోని ముడిపల్లె గ్రామంలో అమృత్ సరోవర్ పథకంలో పటిష్ట పరచిన ముడిపల్లె చెరువును ఉపాధిహామీ ఏపీడీ శోభన్‌బాబు పరిశీలించారు. చెరువులో చేప ట్టిన పూడికతీతను, గట్టును బలపరచి ఉండటాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అమృత్ సరోవర్ పథకంలో చెరువులను పటిష్ట పరుస్తున్నామన్నారు. రూ.7 లక్షల వ్యయంతో చెరువులో పూడికను తొలగించడం, పిచ్చి మొక్కలు తొలగించి శు భ్రం చేయడం, పూడిక తీత మట్టిని చెరువు గట్టుపై వేసి బలపర చడం జరిగిందన్నారు. ముడిపల్లెతో పాటు పరిసర ప్రాంతాలకు నీటిని అందించడానికి ప్రధానమైన ముడిపల్లె చెరువు పూడిక తీసి పటిష్టపరచడంతో వర్షాకాలంలో గతంలో కంటే ఎక్కువ నీటిని నిల్వచేయడానికి వీలౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రమౌళి, ఏపీవో కవిత, జేఈ బి.కిషోర్‌కుమార్, సర్పంచ్ ప్రకాష్, టెక్నికల్ అసిస్టెంట్ జానకిరామన్ పాల్గొన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధి

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి రూరల్ మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కోడ్ నిబంధనలకు అనుగుణంగా ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. మంగళవారం రూరల్ ఎంపిడిఓ కార్యాలయంలో సమావేశం జరిగింది. జెడ్పీటీసీ రత్నమ్మ, వైస్ ఎంపీపీ లు విడుదల మాధవ రెడ్డి, యశోద, మండల పరిధిలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అత్యవసర సేవలైన తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సేవలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. తిరుచానూరు పరిధిలో దోమల వృద్ధికి మురికి కాలువలు కారణమవుతున్నాయని, ప్రజలు



అనారోగ్యాల బారిన పడుతున్నారని ఎంపీటీసీ శివశంకర్ పిర్యాదు చేశారు. కాలువలు శుభ్రపరచాలని కోరారు. అలాగే దామినేడు పరిధిలో నిత్యం చెత్త సేకరణ జరగడం లేదని, చెత్త కుండీలు ఏర్పాటు చేయాలని ఎంపీటీసీ హసీనా కోరారు. ఓటేరు పంచాయతీలోని పాఠశాల అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా ఉందని సర్పంచ్ లక్ష్మీ పిర్యాదు చేశా రు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. సదరు హెడ్మాస్టర్ కు పిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలియ జేశారు. వెంటనే ఎంపీపీ మోహిత్ రెడ్డి స్పందించి పాఠశా లను సందర్శించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికా రులు కూడా వినతులను సకాలంలో పూర్తి చేయాలని, మా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మూడో సారి ఎమ్మెల్యే గా ఎన్నికై హ్యాట్రిక్ సాధించాలని వేంకటపతి నగర్ సర్పంచ్ చిన్ని యాదవ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. పైడిపల్లి పంచాయతీ పరిధిలోఆరోగ్య కేంద్రంలో మందులు అందుబాటులో ఉంచాలని సర్పంచ్ రవి కోరారు. పిర్యాదులు స్వీకరించిన ఎంపీపీ మోహిత్ రెడ్డి సమస్యలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ వెంకట నారాయణ, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

మహిళల్లో ప్రశ్నించేతత్వం పెరగాలి

ఘనంగా మహిళ దినోత్సవం



ప్రజాశక్తి-యాదమరి: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైద్యాధికారిణి డాక్టర్ సురేఖ అధ్యక్షత వహించారు. రిటైర్డ్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ హంస వర్ధిని అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శివయ్య మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందున్నా రన్నారు. అలాగే స్థానిక ఉన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్షులు శివయ్య, కార్యదర్శి హరి ప్రసాద్ రెడ్డిల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గిరిరాజు మాట్లాడుతూ పెద్దల మాటలను స్ఫూర్తిగా తీసుకొని నేటి విద్యార్థులు రేపటి తమ సమాజ స్థాపనలో ప్రమిదలు కావాలని పిలుపునిచ్చారు. రిటైర్డ్ డిప్యూటీ డిఎంహెచ్ఓ హంస వర్ధిని, ఉపాధ్యాయురాలిని సన్మానించారు.

నగరి: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం



ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంను కళాశాల ప్రిన్సిపల్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో మహిళల ఆత్మ గౌరవాన్ని, సాధికారతను గుర్తించడం 20వ శతాబ్దంలో ప్రారంభమైందని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ భాస్కర రాజు మాట్లాడుతూ భారత దేశంలో రాజ్యాంగ పరంగా, చట్ట పరంగా మహిళలకు సమాన హక్కులు, అవకాశాలను కల్పించిందన్నారు. మహిళా సాధికారత విభాగం కన్వీనర్ ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా సజనాత్మక, ఇన్నవేషన్, కమ్యూనికేషన్ టెక్నాలజీ రంగాలలో విశేషంగా రాణిస్తున్నారని తెలిపారు. అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ మహిళలు సహనంలో, సమన్వయం సాధించడంలో, నాయకత్వం వహించడంలో, కమ్యూనికేషన్‌లో పురుషులకంటే ఆధిక్యత ప్రదర్శిస్తున్నారని తెలిపారు. అధ్యాపకులు పంకజ, చిన్నపాపమ్మ, సుహాసిని, రమణా రెడ్డి, రామాంజులు, భాస్కర్, గోపి, శ్రీనివాస్, నాగార్జున, నరసయ్య, శివలక్ష్మి, మునికుమారి, జేకేసీ మెంటార్ లాల్ భాషా, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని స్థానిక ఆర్డీఓ సుజన అన్నారు. మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ కృష్ణవేణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుజన మాట్లాడుతూ మహిళలు సాధికారత సాధించాలని సూచించారు. ఏరియా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రమేష్, ప్రవీణలు మాట్లాడుతూ భ్రూణ హత్యలు జరగకుండా చూడాలని తెలిపారు.

కార్వేటినగరం: మహిళలకు సంబంధించిన చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్



డాక్టర్ ఎస్. విజయులు రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ సీఎన్ లత ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పుత్తూరు సబ్ కోర్టు లాయర్లు త్రివేణి, నిత్య పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించి ముందుకు నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విష్ణుప్రియ, లావణ్య, భార్గవి, నర్మద, మహిళా సిబ్బంది పాపులూరి అశ్విని, గీత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

'పుట్టిన గడ్డకి, సమాజానికి నావంతు ఏదైనా చేయాలనే తపనతోనే పోలీసు విభాగంలోకి అడుగుపెట్టాను.. క్రైంరేటును తగ్గించడంలో నావంతు పాత్ర నేను పోషిస్తున్నాను. గతంలో పోలిస్తే ముఖ్యంగా మహిళల్లో ప్రశ్నించేతత్వం పెరిగింది. పిల్లల్లో మానవీయ విలువలు పెంచడం ద్వారా వారు పక్కదారులు పట్టకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి.' అని తిరుపతి క్రైం ఎఎస్‌పి విమలకుమారి చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఓ మహిళగా తాను సాధించిన విజయాలను 'ప్రజాశక్తి'తో పంచుకున్నారు.

ప్రజాశక్తి-తిరుపతి సిటి

పేరు: బి.హెచ్.విమలకుమారి.
భర్త: ఎన్.శ్రీనివాసరావు (న్యాయవాది, తిరుపతి).
తల్లిదండ్రులు: లక్ష్మీనరసింహమూర్తి, సరోజిని దేవి.
కుటుంబం: ఇద్దరు అన్నలు ఇంజనీరు, లాయరు, ఒక అక్క డాక్టరు, తమ్ముడు డిఫెన్స్‌లో విధులు నిర్వహిస్తున్నారు.

1989 జనవరి 16వ తేదీన పోలీసు విభాగంలో ఎస్ఐగా విజయవాడలో విధుల్లో చేరాను. విశాఖపట్టణంలోనూ ఎస్ఐగా విధులు నిర్వహించాను. విజయనగరానికి సిఐగా ఉద్యోగోన్నతి పొంది బదిలీపై వెళ్లాను. డిఎస్‌పిగా తిరుపతి, హైదరాబాదు, కర్నూలు, అనంతపురం, తిరుపతి (టిటిడి), చిత్తూరులో విధులు. ప్రస్తుతం తిరుపతి క్రైమ్ ఎఎస్‌పిగా బాధ్యతలు నిర్వహిస్తున్నాను. శ్రీకాకుళం జిల్లా మంగళపురానికి చెందిన ఆమెకు ఇప్పటి వరకు 234 రివార్డులు లభించాయి. ఏపి పోలీసు సేవా పతకం అందుకున్నారు.

ప్రజాశక్తి: పోలీసు ఉద్యోగమే ఎందుకు ఎంచుకున్నారు?

ఏఎస్‌పి: సమాజానికి ఏదైనా చేయాలనుకునేదాన్ని. మార్పు కోసం ఫైట్ చేయాలంటే పోలీసు ద్వారానే సాధ్యం. అందుకే చిన్నప్పుడే పోలీసును అవ్వాలని నిర్ణయించుకున్నాను. పట్టుబట్టి పోలీసు విభాగంలో చేరాను. ఇదేమి యాదృచ్ఛికంగా రాలేదు. ఎంతో కష్టపడ్డాను. 1989లో ఎస్ఐగా పోలీసు ఉద్యోగంలో చేరాను.

ప్రజాశక్తి: మీ చిన్నతనానికి ఇప్పుడు మహిళల్లో ఏ మార్పు గమనించారు?


ఏఎస్‌పి విమలకుమారి

ఏఎస్‌పి: 30, 40 సంవత్సరాలకు ముందు మహిళల్లో పెద్దగా అవగాహన ఉండేదికాదు. ఎక్కువ శాతం మహిళలు అన్నింటినీ భరించేవారు. ఇప్పుడు అవగాహన పెరగడంతో ప్రశ్నించడం నేర్చుకున్నారు.

ప్రజాశక్తి: విధి నిర్వహణ మీకు సంతృప్తినిస్తుందా..?

ఏఎస్‌పి: నేను ఎంచుకున్న ఉద్యోగం కాబట్టి చాలా సంతృప్తితో పనిచేస్తున్నాను. ముఖ్యంగా మహిళలకు న్యాయం జరిగినపుడు ఓ మహిళగా చాలా ఆనందంగా ఉంటుంది. క్రైం రేటు తగ్గించడంలోనూ శక్తివంచన లేకుండా పనిచేస్తున్నాను. సంతృప్తినిచ్చిన ఘటనలు చాలా ఉన్నాయి. గతంలో విశాఖపట్నంలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసేటపుడు 1998లో ఓ బ్రాహ్మణ వృద్ధురాలి హత్య జరిగింది. ఈ కేసును సవాల్‌గా తీసుకున్నాం. మూడు బృందాలుగా విచారణ ప్రారంభించాం. ఎక్కడ ఎలాంటి ఆధారాలూ లభ్యం కాలేదు. గుర్తు తెలియని మహిళ వివరాలు తెలియదు. ఓ ఇడ్లీ కొట్టు అతనితో కలిసి ఉంటుందని తెలిసి ఆ దిశగా విచారించాం. విజయనగరానికి వ్యక్తిగా గుర్తించాం. అయితే ఓ మహిళతో కలిసి రాజమండ్రిలో ఉంటున్నట్లు తెలిసింది. వృద్ధురాలి ఒంటిపై ఉన్న నాలుగు బంగారు గాజులు, ఒక చైన్‌కోసం ఆమెను పథకం ప్రకారం హత్య చేసినట్టు వెల్లడయ్యింది. మూడు రోజుల్లోల ఈ కేసును పరిష్కరించాం. అది నాకు చాలా ఆత్మసంతృప్తిని ఇచ్చింది.

ప్రజాశక్తి: క్రైం విభాగంలో విధులు ఎలా ఉన్నాయి?

ఏఎస్‌పి: క్రైమ్‌లో రకరకాల కేసులు ఛాలెంజ్ ఇచ్చేలా ఉంటాయి. వాటిని ఛేదించేందుకు క్షుణ్ణంగా పరిశీలన అవసరం. ఇళ్లల్లో గృహిణిలు చాలా అజాగ్రత్తగా ఉంటున్నారు. బీరువాలకు తాళాలు సక్రమంగా వేయరు. వేసినా దానికే పెట్టడం, ఫ్రిజ్‌పై పెట్టడం, అందరికీ కనిపించేలా పెట్టడం వంటివి చేస్తుండడంతో నిందితులు సులువుగా దొంగతనాలు చేస్తున్నారు. మహిళల్లో అవగాహన పెంచుతున్నాం.

ప్రజాశక్తి: తల్లిదండ్రులకు మీరిచ్చే సూచన?

ఏఎస్‌పి: తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో కాస్త జాగ్రత్త వహించాలి. బిజీ జీవితంలో భార్యాభర్తలు ఇద్దరూ పనులు చేసుకుంటూ పిల్లల పట్ల పెద్దగా పట్టించుకోవడం లేదు. దీంతో పిల్లలకు చెడు సావాసాలు ఎక్కువ అవుతున్నాయి. విలువలు మరిచిపోతున్నారు. మానవీయ విలువలను నేర్పించాల్సిన అవసరం ఉంది. అప్పుడు చెడు మార్గాల వైపు వెళ్లరు. తల్లిదండ్రులు సహనం కోల్పోవద్దు.

ప్రజాశక్తి: ప్రస్తుతం మహిళలకు కల్పుతున్న అవకాశాలపై !

ఏఎస్‌పి: పురుషాహంకార సమాజంలో పురుషులు, స్త్రీలు సమానం అంటున్నారు. అవకాశాలు ఇచ్చినట్లు ఇచ్చి సమానత్వం అంటునే పెత్తనం చెలాయిస్తారు. ఇలాంటి సమానత్వం కాదు మహిళలకు కావాల్సింది. సాటి మనిషిగా గుర్తించి, ప్రోత్సహించి, వారి ఎదుగుదలకు కృషి చేయాలి.

ప్రజాశక్తి: మహిళలకు మీరిచ్చే సలహా?

ఏఎస్‌పి: అన్నిట్లో సగం సగం అంటూ ముందుకెళుతున్నారు. భరించే విధానం నుంచి ప్రశ్నించే తత్వానికి అలవాటు పడ్డారు సంతోషం. ఏదో సాధిద్దామని అందరికి ఉంటుంది. కానీ ఏమి సాధించాలనేది ఖచ్చితమైన నిర్దేశం ఉండాలి. అనుకున్న లక్ష్యం వైపు పట్టుదలతో ముందుకెళ్లితే తప్పని సరిగా విజయం తథ్యం. నిరాశ నిస్పృహలకు తావివ్వొద్దు. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చట్టాలను సద్వినియోగం చేసుకుని ముందుకెళ్లాలి.

ఘనంగా మహిళా దినోత్సవం



ప్రజాశక్తి-గుడిపల్లి: ద్రావిడ విశ్వవిద్యాలయం మహిళా సెల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం వర్సిటీ కందుకూరి వీరేశలింగంపంతులు ఆడిటోరియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వర్సిటీ వైస్‌ఛాన్సలర్ తుమ్మల రామకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలకు గౌరవ అతిథిగా పాల్గొన్న వర్సిటీ రెక్టార్ టి.అనురాధ మాట్లాడుతూ... పూర్వం కంటే ప్రస్తుత పరిస్థితులు కొంత వరకు మారినా.. నేటి సమాజంలోని వ్యక్తుల ఆలోచనా ధోరణులను మార్చలేకపోతున్నామని పేర్కొన్నారు. ఒక స్త్రీ ఉద్యోగరీత్యా చదువు రీత్యా బయటకు వచ్చినప్పుడు వారు ఎదుర్కొంటున్న హేయమైన సంఘటనల గురించి ప్రస్తావిస్తూనే.. చదువుతో పాటు సంస్కారం కూడా నేర్చుకోవాలన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న వర్సిటీ రిజిస్ట్రార్ ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మానవ మనుగడలో అత్యంత ప్రధాన పాత్రలు వహించే విద్య, చదువు, సంస్కారాలకు సంబంధించి మనం అధిపతులుగా లక్ష్మీదేవి, పార్వతీ దేవి, సరస్వతీ దేవి అమ్మవార్లు ఉన్నారన్నారు. మానవజాతి మనుగడకు ప్రాణం పోసింది మగువే అని తెలిపారు. త్యాగంలో, అనురాగంలో తరుగని పెన్నిధి మగువ అని, మానవ జాతి మనుగడ స్త్రీమూర్తి పైనే ఆధారపడి వుందన్నారు. మన సంస్కృతిలో స్త్రీ పురుషుల సమన్వయ జీవితాన్ని అర్ధనారీశ్వర తత్వంగా భావిస్తామన్నారు. ఈ వేడుకల్లో రిజిస్ట్రార్ సతీమణి ఆకేపాటి మాధురి, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్ తప్పనిసరి

'ప్రజాశక్తి'తో యశోదాబాయ్ ఐఎఫ్ఎస్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణించగలుగుతున్నారు. ఇంతటి అభివృద్ధిని మహిళాలోకం సాధించుకున్నా నేడు ఎక్కడో ఒక చోట కులం పేరుతోనూ, మతం పేరుతోనూ, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మహిళల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా నేడున్న పోటీ ప్రపంచంతో పోటీని అధిగమించడానికి, నారి నేడు సమాజంలో సరిసాటిగా కొనసాగడానికి ఎటువంటి ప్రమాణాలను పాటించాలన్న విషయాలపై అటవీశాఖ బయోట్రిమ్ స్టేట్ సిల్వికల్చరిస్ట్ యశోదా భాయ్(ఐఎఫ్ఎస్)తో ప్రజాశక్తి ముఖాముఖి నిర్వహించింది. మహిళలు నేడు అవలంబించాల్సిన అంశాలను యశోదా భాయ్ చక్కగా వివరించారు.


యశోదాబాయ్ ఐఎఫ్ఎస్

ప్రజాశక్తి: ఆడపిల్లలందరికి విద్య అందుతోందా?

యశోదా భాయ్: గతంతో పోల్చుకుంటే ఆడపిల్లలు విద్యలో ముందంజలోనే ఉన్నారు. కాని పిల్లలు ఎంచుకున్న లక్ష్యాలకనుగుణంగా వారి తల్లిదండ్రులు తగిన సహకారాన్ని అందించాల్సి ఉంది. తల్లిదండ్రులు వారి పిల్లలు ఈ లక్ష్యాలవైపు నడవాలనే ఒత్తిళ్ళు ఉండకుండా ఉంటే మరింతగా ఈ పోటీ ప్రపంచంతో ఆడపిల్లలు పోటీ పడగలరు. గతంలో కర్నూలు సోషల్ ఫారెస్ట్ విభాగంలో పనిచేసేటపుడు అక్కడ గ్రామీణ ప్రాంతాల్లో ఆడపిల్లల డ్రాపౌట్స్ ఎక్కువగా ఉండడం గమనించాను. తర్వాత పరిస్థితులు మారాయని అనిపిస్తోంది.

ప్రజాశక్తి: మహిళల మానసిక దృఢత్వానికి మీ సూచన?

యశోదా భాయ్: మహిళలు ముఖ్యంగా మానసిక దృఢత్వాన్ని కలిగి, దాన్ని పెంపొందించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నేడు సమాజంలో ఒక మహిళ చైతన్యవంతంగా బతికే పరిస్థితుల్లో కొన్ని సంఘటనలు అటీ వృత్తిరీత్యా, కుటుంబ సమస్యలు ఏవేనీ వావచ్చు. ఏ ఒక్కదానిలో మానసిక దృఢత్వాన్ని కోల్పోకూడదు. సమస్యల పరిష్కారానికి ఆవేశ పూరిత నిర్ణయాలు తీసుకోకుండా విచక్షణతో ఆలోచించి నిర్ణయాలు తీసుకుంటే చక్కటి జీవితాన్ని గడపగలుగుతారు.

ప్రజాశక్తి: స్మార్ట్‌ఫోన్ వినియోగంతో ప్రయోజనాలు ఉన్నాయా?

యశోదా భాయ్: నేడు టెక్నాలజీ కొత్తగా రూపాంతరాలు చెందుతూ మనిషి చేతుల్లోకి ప్రపంచ విశేషాలను అందుబాటులో ఉంచింది. మహిళలు గాని, పురుషులు గాని, విద్యార్థులు కాని ఎవరైన టెక్నాలజీ వినియోగాన్ని పరిమితులు దాటితే అనర్ధాలు జరిగే అవకాశాలు లేకపోలేదు. స్మార్ట్‌ఫోన్ల వినియోగం నేడు యువతలో బాగా పెరిగిపోయింది. ఎంతగా అంటే అర్ధరాత్రి దాటాక కూడా నిద్రపోకుండా ఛాటింగ్‌లతో కాలక్షేపం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఆరోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. ముందు విద్యకు సంబంధించి సందేహాలకు సమాధానాల కోసం గ్రంథాలయాలకు వెళ్లేవారు. ఇప్పుడు సమస్త సమాచారం స్మార్ట్‌ఫోన్‌ల ద్వారా అందరికి అందుబాటులో ఉంది. ఆనాడు సమయానుగుణంగా తెరచి ఉంచే గ్రంథాలయాలకు వెళ్ళివచ్చినపుడు రాని ఆరోగ్య సమస్యలు నేడు చిన్నవయస్సులోనే హృద్రోగ సమస్యలతో మరణించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వ్యక్తిగత క్రమశిక్షణతో మెలిగితే మంచి పౌరులుగానే కాకుండా ఆరోగ్యవంతులుగాఉంటారు. ఇటువంటి పరిస్థితుల్లో పిల్లలపై తల్లిదండ్రుల స్వీయ పర్యవేక్షణ చాలా అవసరం.

ప్రజాశక్తి: కమ్యూనికేషన్ స్కిల్స్‌పై?

యశోదా భాయ్: నేడు మహిళలు ఉన్నత రంగాల్లో రాణించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అందిపుచ్చుకోవాలి. దేశ అత్యున్నత సర్వీసుల్లో ఉద్యోగాలు సాధించినప్పుడు ఆయా ప్రాంతీయ భాషలతో పాటుగా ప్రత్యామ్నాయంగా అందరికి సులభతర రీతిలో ఉండే ఇంగ్లీషు భాషను తప్పనిసరిగా నేర్చుకోవాలి. అభ్యర్ధి వారి నైపుణ్యతను ప్రదర్శించడానికి, ప్రతిభ గల వారిగా గుర్తింపు సాధించడానికి ఇంగ్లీషు భాష నేడు తప్పనిసరి. కమ్యూనికేషన్ స్కిల్స్‌పై మంచి పట్టున్న వారికే నేడు మొదటి ప్రాధాన్యతలు దక్కుతున్నాయి.

'శ్రీజ' పాల ఉత్పత్తిలో ముందంజ..!

మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రయాణం

మహిళా సాధికారతే లక్ష్యంగా సాగుతున్న 'శ్రీజ' ప్రయాణం పాల ఉత్పత్తిలో ముందంజలో ఉంది.. మహిళల ఆర్థిక స్థితిగతులను మార్చేందుకు తీసుకుంటున్న నిర్ణయాలు కుటుంబాల్లో గౌరవాన్ని పెంచుతున్నాయి. పోటీతత్వంతో పరుగులు పెడుతున్నా, ఎక్కడా రాజీపడకపోవడం ఆ డెయిరీ ప్రత్యేకత. పాల ఉత్పత్తిదారులనుంచి డెయిరీ యాజమాన్యం వరకూ అందరూ మహిళలే.

2014లో చిత్తూరు జిల్లాలో డెయిరీలు సరిగ్గా లేకపోవడంతో కరువు ప్రాంతంలో పాడి రైతులను ఆదుకోవాలని నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్‌డిడిబి) సహకారంతో 'శ్రీజ' మహిళా పాల ఉత్పత్తిదారుల సంస్థగా ఆవిర్భవించింది. గ్రామీణ ప్రాంతాల మహిళల్లో ఆర్థిక చైతన్యాన్ని తీసుకొచ్చింది. నేడు ప్రపంచంలోనే అతి పెద్ద మహిళా పాల ఉత్పత్తిదారుల సంస్థగా ఖ్యాతిని సొంతం చేసుకుంది. నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితత్వంతో పాటిస్తూ వినియోగదారుల మన్ననలు అందుకుంటోంది. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'శ్రీజ' ప్రత్యేక కథనం.

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం): మొదటగా 2014లో కేవలం 27 మంది సభ్యులతో ప్రారంభమైన శ్రీజ ప్రయాణం నేడు లక్షకు పైగా సభ్యులతో రోజుకు సగటుగా నాలుగున్నర లక్షల పాల సేకరణ జరుగుతోందంటే శ్రీజ అకుంఠిత సంకల్పానికి ఇది నిదర్శనంగా చెప్పవచ్చు. నెలలో రెండు సార్లు పాలు పోసిన వారికి పారదర్శకంగా నగదు చెల్లింపులు కేవలం మహిళ ఖాతాల్లోకి మాత్రమే జమచేయబడుతాయి. మహిళా సాధికారతకు ఇది మరో నిదర్శనం. ఎక్కడా మధ్యవర్తుల ప్రమేయం అనేది ఉండకుండా లబ్ధిదారులకు నగదు చెల్లింపులు జరుగుతాయని సంస్థ సిఈఓ జయతీర్ధాచారి తెలిపారు. మహిళలను వారివారి కుటుంబ పోషణలో ప్రాముఖ్యత స్థానం కల్పించామన్న సంతోషం కలుగుతోందని, మరింత మంది గ్రామీణ మహిళలను ఆర్థిక చైతన్యవంతులుగా చేయడమే లక్ష్యంగా శ్రీజ కార్యకలాపాలు కొనసాగిస్తామని ప్రోక్యూర్‌మెంట్ హెడ్ తిమ్మప్ప తెలిపారు.

'శ్రీజ' డైరెక్టర్స్ బోర్డు నిర్వహణ ఓ ప్రత్యేకమే

15 మంది డైరెక్టర్స్‌తో బోర్డు నిర్వహణ జరుగుతుంది. శ్రీజ సంస్థకు పాలుపోసే వారు డైరెక్టర్లుగా నియమితులవుతారు. ఇందులో రాజకీయ పార్టీలలో పదవుల ఉన్న వారు అనర్హులు. డైరెక్టర్లుగా ఉండే వారు 12వ తరగతి వరకు ఉత్తీర్ణులై ఉండాలి. 13మంది మహిళలు(శ్రీజకు పాలు పోసే వారు) డైరెక్టర్లుగా ఉంటారు. కొంత మంది నిష్ణాతులూ డైరెక్టర్స్ బోర్డులో ఉంటారు వాప్యార సలహాలు అందివ్వడానికి. సమిష్టిగా నిర్ణయాలను తీసుకొని ఇటు సంస్థ ఎదుగుదలకు, వినియోగదారులకు, సంస్థను నమ్ముకొన్న వారికి చేయూతనివ్వడం జరుగుతుందని శ్రీజ బోర్డు ఛైర్మన్ శ్రీదేవి స్పష్టం చేశారు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌కు సంస్థ ట్యాబ్‌లను అందించి, వార్షిక బడ్జెట్ రూపకల్పనలోనూ తగిన తర్ఫీదును అందిస్తోంది.

తక్కువ సమయంలోనే పక్క రాష్ట్రాలకు



శ్రీజ సంస్థను నెలకొల్పి అతి తక్కువ సమయంలోనే పక్క రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకకు శ్రీజ ఉత్పత్తులకు ఎగుమతులు చేయగలిగాం. శ్రీజలో మహిళల భాగస్వామ్యం చాలా కీలకం. వారి సహకారంతోనే సంస్థ ఇంత వేగంగా ఎదుగుతోందనడంలో అతిశయోక్తిలేదు. మరిన్ని అరుదైన విజయాల వైపు శ్రీజ నడుస్తుంది.

- జయతీర్ధాచారి, సిఇఒ

బాధ్యతతో నడుపుతున్నాం



శ్రీజ అంటే నాణ్యత పాల ఉత్పత్తులకు చిరునామాగా పేర ఁతీసుకొస్తున్నాం. స్వచ్ఛమైన పాలను సమాజానికి అందివ్వాలనే కృతనిశ్చయంతో ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తున్నాం. మార్కెట్ పోటి ధరను శ్రీజ వాటాదారులకు అందివ్వడం జరుగుతోంది. శ్రీజ ఆవిర్భావంతో గ్రామీణ ప్రాంత మహిళల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడ్డాయి. నెలలో 15 రోజుల కోసారి కుటుంబం కోసం రూపాయి రాబోతుందన్న ధీమాను శ్రీజ తీసుకొచ్చింది.

- సిద్దారెడ్డిగారి శ్రీదేవి, శ్రీజ సంస్థ ఛైర్మన్

డైరెక్టర్‌గా చాలా విషయాలను తెలుసుకున్నా



మొదటగా నేను రెండు ఆవులతో శ్రీజ సంస్థకు పాలు పోయడం ప్రారంభించాను. అదే నేడు ఏడు ఆవులకు పెరిగింది. గ్రామీణ ప్రాంతం నుండి వచ్చి నేడు చాలా విషయాలను తెలుసుకున్నాను. కుటుంబ నిర్వహణలో ఆర్థికంగా ఆదుకొనే స్థాయికి శ్రీజ నన్ను తీసుకొచ్చింది.

- చంద్రకళ, డైరెక్టర్- జయతీర్ధాచారి, సిఇఒ,

ఈ సర్టిఫికెట్లు ఏం చేసుకోనూ అనుకున్నా



పెళ్ళి అయ్యి అత్తగారింటికి వచ్చేసా... ఇక నేను చదువుకున్న సర్టిఫికెట్లు ఏం పనికొస్తాయి అనుకున్నా... కాని నేడు శ్రీజకు పాలు పోసి బోర్డులో డైరెక్టర్‌గా కూర్చోగలిగాను. శ్రీజ సంస్థ బోర్డులో డైరెక్టర్ అయిన నాకు మా ఇంట్లోనే కాదు... గ్రామంలో కూడా గౌరవం పెరిగింది. డైరెక్టర్‌గా ఉన్నందుకు నాకు చాలా సంతోషంగా ఉంది.

- తాయారమ్మ, డైరెక్టర్, శ్రీజసంస్థ

పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించుకుందాం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పీడీఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గ్రామ సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తత ప్రచారం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఏఐటీయూసీ పట్టణ నాయకులు మహేష్ మాట్లాడుతూ పీడీఎఫ్ అభ్యర్థులు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు చేశారని గుర్తు చేశారు. గ్రాడ్యుయేట్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ అభ్యర్థి బాబురెడ్డిలను గెలిపించాలని కోరారు.

శ్మశానానికి దారి చూపరూ..!

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: ఎల్లమంద పంచాయతీ గుట్టకింద మాదిపల్లిలోని ప్రజలకు సౌకర్యంగా శ్మశానానికి దారి సమస్య పరిష్కరించాలని మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ పల్లెపాకు నాగ రాజు ఆధ్వర్యంలో మంగళవారం రెవె న్యూ అధికారులకు వినతిపత్రం అందిం చారు. పేదలకు ఉపాధి పనులు కల్పించాలని ఏపీవో ఆశా రాణికి వినతిపత్రం అందించారు. కార్య క్రమంలో సుండుపల్లి రవి, ఎమ్మార్పీఎస్ కో కన్వీనర్ గిరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

'మా నమ్మకం నువ్వే జగన్' అనిపించండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఈ నెల 18వ తేదీ నుంచి నిర్వహించ తలపెట్టిన 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని అందరూ సమన్వయంతో విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక వైసిపి క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో సమావేశమయ్యారు. ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల స్టిక్కర్లను వారి గృహాల తలుపులకు అతికించి అభిప్రాయాలను సేకరించాలన్నారు. అలాగే గత ప్రభుత్వ పాలనలో పథకాలతో జన్మభూమి కమిటీలు, టిడిపి నాయకులు ఎలా జేబులు నింపుకున్నారో, ప్రస్తుత మన ప్రభుత్వ పాలనలో ఇంటి ముందుకే పథకాలు వాలంటీర్లు అందజేస్తున్న తీరును చాటి చెప్పాలన్నారు. తద్వారా గత ప్రభుత్వానికి మన వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి నడుమ ఉన్న తేడాను ప్రజలు గ్రహించేలా చేయాలని తెలిపారు.



ప్రజా వ్యతిరేక నిర్ణయాలను నిలదీయాలి



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను క్షేత్ర స్థాయిలో నిలదీయాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచించినట్లు ఆ పార్టీ నాయకులు పోతుగుంట విజయ్‌బాబు తెలిపారు. మంగళవారం కలికిరిలో జరిగిన యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దష్ట్యా వారికి అండగా నిలిచి పోరాటం చేయాలని సూచించారు. అలాగే పార్టీ గెలుపు కోసం శక్తివంచన లేకుండా కషి చేయాలని సూచించినట్లు తెలిపారు.

అమ్మాభగవాన్ జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి-వరదయ్యపాలెం: వరదయ్యపాలెం మండలంలోని బత్తలవల్లంలో వెలసిన అమ్మాభగవాన్ 74వ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కష్ణాజీ చేతుల మీదుగా వికలాంగులకు ట్రైసైకిళ్లు, వీల్ చైర్లు, క్రచర్స్, చెవిటి మిషన్లు, బ్లైండ్ స్టిక్స్, యాలోజిస్టిక్స్ తదితర పరికరాలను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో లోక ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ దాసాజీ, జనరల్ మేనేజర్ సునీల్ జిౖట్రస్ట్ ప్రతినిధి ఉమాపతి దాసాజీ, డీఎస్పీ జగదీష్ నాయక్, సిఐలు శ్రీనివాసులు, శివకుమార్‌రెడ్డి, ఎస్సైలు నాగార్జునరెడ్డి, అరుణ్‌కుమార్‌రెడ్డి, హనుమంతప్ప, నాయకులు మాజీ సర్పంచ్ తిలక్‌బాబు, సర్పంచ్ వేణుగోపాల్, అబ్బుల్, లతీఫ్, ప్రసాద్, తొందూరు సర్పంచ్ రమణయ్య, ఉదయ్ కుమార్, లక్ష్మీనారాయణ, గుత్తి త్యాగరాజు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా సాయం పంపిణీ



ప్రజాశక్తి -సత్యవేడు: పెద్దఈటిపాకం పంచాయతీ పరిధిలోని రాచపాలెం గ్రామంలో ఇటీవల మృతిచెందిన కుమార్ కుటుంబానికి మంగళవారం ఎంపీడీవో బాలగణేష్ తక్షణ సాయంగా రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ రూబెన్, సీనియర్ అసిస్టెంట్ శివయ్య, పంచాయతీ కార్యదర్శి జలజశ్రీ, డిజిటల్ అసిస్టెంట్ రమేష్, గ్రామ వాలంటీరు పార్దీబన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతను కలిసిన రజనీకాంత్



ప్రజాశక్తి-నాయుడుపేట: బీఆర్ఎస్ మహిళా నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల.కవిత బీఆర్ఎస్ శ్రేణులతో హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో సూళ్లూరుపేట నియోజకవర్గం యువనాయకుడు రజినీకాంత్ పాల్గొన్నాడు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం అవుతున్న తీరును, ఆదరణను ఏపీ అధ్యక్షులు తోట చంద్రశేఖర్, సీనియర్ నాయకులు రావెల కిశోర్‌బాబు అందిస్తున్న సహకారాన్ని ఆమెకు వివరించారు.

దివ్యాంగుడికి ట్రై సైకిల్ పంపిణీ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రేణిగుంట మండలం మల్లెమడుగు ఎస్సీ కాలనీకి చెందిన దివ్యాంగుడు పులిగోటి గణేష్‌కు స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తన సొంత ఖర్చులతో మంగళవారం ట్రై సైకిల్‌ ను అందజేశారు. వికలత్వంతో బాధపడుతున్న గణేష్ తనకు ట్రై సైకిల్ ఇప్పించాల్సిందిగా ఎమ్మెల్యేను అభ్యర్థించారు. ఆయన అభ్యర్థన మేరకు సైకిల్‌ను అందించారు. ఆపరేషన్ చేసుకొని ఇబ్బంది పడుతున్న తొట్టంబేడు మండలం శివనాథపురానికి చెందిన బాలకష్ణకు ఎమ్మెల్యే రూ.5 వేలు ఆర్థిక సాయం చేశారు.



క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలి

ప్రజాశక్తి-కోట: విద్యతోనే మంచి నడవడికను అలవర్చుకోవచ్చునని.. క్రమశిక్షణ ప్రధానమని ఎంపీడీవో భవాని, ఎంఈవో సునీల్ కుమార్ తెలిపారు. మంగళవారం కోట దళితవాడలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అంబేద్కర్ యూత్ దాతత్వంతో విద్యాసామగ్రి పంపిణీ చేశారు. అంబేద్కర్ యూత్ ప్రతినిధులు మీజూరు చంద్రప్రకాష్, కర్లపూడి కిషోర్, కే రమేష్, ఎంపల కిరణ్, వెంకటేశ్వర్లు, వల్లం చింటు, తిన్నెలపూడి శివశంకర్ తదితరులను వారు అభినందించారు. ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ముందస్తుగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు అంబేద్కర్ యూత్ ప్రతినిధులు వెల్లడించారు. అనంతరం అంబేద్కర్ యూత్ ప్రతినిధులు కార్యక్రమానికి హాజరైన అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు, స్థానికులు, యువకులు పాల్గొన్నారు.



ఏఈపీఎస్...ఇదొక కొత్తరకం సైబర్ మోసం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ : తిరుపతి జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల చేతిలో ఫ్రాడ్ జరిగినట్లు అయితే వెంటనే నిర్భయంగా వచ్చి పోలీసు వారిని ఆశ్రయించాలని జిల్లా ఎస్పీ పి.పరమేశ్వర రెడ్డి సూచించారు. ఏఈపిఎస్ ద్వారా కొత్తరకం సైబర్ మోసాన్ని పోలీసులు పసిగట్టి బాధితుడికి న్యాయం చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ తిరుపతి నగరానికి చెందిన విజయ్ సేవింగ్ అకౌంట్ నుండి ఫిబ్రవరి 1న 25వేల రూపాయల డబ్బు డెబిట్ అయ్యింది. సంబంధిత మెసేజ్ బాధితునికి రాలేదు. కొన్ని రోజుల తరువాత అతను డెబిట్ అయిన విషయాన్ని గ్రహించి బ్యాంక్‌కు వెళ్ళి ఆరా తీశాడు. సైబర్ క్రైమ్ నేరగాళ్ల చేతిలో మోసపోయామన్న విషయాన్ని గ్రహించి వెంటనే తిరుపతి సైబర్ ల్యాబ్ పోలీసులను ఆశ్రయించాడు. సైబర్ క్రైమ్ ల్యాబ్ పోలీస్ వారు వెంటనే బాధితుని అకౌంట్ స్టేట్మెంట్‌ను చూశారు. ఏఈపిఎస్ (ఆధార్ ఎనబ్డ్ పేమెంట్ సిస్టమ్) ద్వారా సైబర్ నేరగాళ్లు మోసం చేశారని గ్రహించారు. దర్యాప్తు భాగంగా బాధితుడు మొబైల్‌లో మై ఆధార్ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని ఆధార్ లాక్ పెట్టి బాధితుని అమౌంట్ మోసగాళ్ల చేతికి దక్కకుండా సైబర్‌ల్యాబ్ పోలీసులు సంబంధిత బ్యాంకు అధికారులతో మాట్లాడి చేశారు. ఈ యాప్ ద్వారా బాధితుడి అమౌంట్‌లో డబ్బు డెబిట్ అవ్వదని వెల్లడించారు. రీఫండ్ లెటర్స్‌ను సైబర్‌ల్యాబ్ పోలీసులు బ్యాంకుకు, ఆర్‌బిఐకి రీఫండ్ చేయాలని రిక్వెస్ట్ పెట్టారు. దీంతో బాధితుడి అకౌంట్‌లోకి మంగళవారం పోయిన డబ్బు మొత్తం రీఫండ్ అయిందని ఎస్‌పి తెలిపారు. సైబర్ క్రైమ్ ద్వారా మోసపోయిన వారు తిరుపతి సైబర్ ల్యాబ్ లేదా సంబంధిత పోలీస్ స్టేషన్‌కు, 1930 నెంబర్లను పిర్యాదు చేస్తే చాలు ఎటువంటి ఎన్‌సిఆర్‌పి లేకుండానే రీఫండ్ చేయడం జరుగుతుందన్నారు. సైబర్ నేరాల బారిన పడిన వారు ఆందోళన చెంద కుండా తెలిపిన సమాచారం ప్రకారం ఫిర్యాదు చేస్తే బాధితులకు సకాలంలో పూర్తి న్యాయం జరుగుతుందని జిల్లా ఎస్‌పి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ స్వాధీనం



ప్రజాశక్తి-నాయుడుపేట: నాయుడుపేట మండలంలోని మేనకూరు నుంచి భీమవరానికి ఎలాంటి అనుమతులు లేకుండా 4 టన్నుల ఇసుకను అక్రమంగా తీసుకెళుతుండగా మంగళవారం సెబ్ పోలీసులు డ్రైవర్లను అదుపులోకి తీసుకుని ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు. దాడుల్లో సీఐతోపాటు కానిస్టేబుళ్లు వెంకటయ్య, వెంకటేశ్వర్లు, తిరుమలరావు పాల్గొన్నారు.

టీటీడీ మహిళా ఉద్యోగుల రక్తదానం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతిలోని కేంద్రీయ ఆసుపత్రిలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులు రక్తదానం చేయడం అభినందనీయం అన్నారు. మహిళా ఉద్యోగులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, ముఖ్య వైద్యాధికారి డాక్టర్ మురళీధర్, సంక్షేమ విభాగం డిప్యూటీ ఈవో స్నేహలత, ఆర్ఎంవో డాక్టర్ నర్మద పాల్గొన్నారు.

ఆన్‌కాల్ డ్రైవర్లకు దరఖాస్తులు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి డిపోలో ఆన్ కాల్ డ్రైవర్లుగా పని చేయుటకు ఆసక్తి కలిగిన వారు దరఖాస్తు చేసుకోవచ్చని డిపో మేనేజర్ రాజ వర్ధన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. రెండేళ్ల హెవీ లైసెన్సు కలిగిన వారు ఈ పోస్టులకు అర్హులని ఆయన తెలిపారు. వివరాలకు శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపోను సంప్రదించాలని సూచించారు.

ఉత్తమ సీడీపీవోగా ఫర్జానా



ప్రజాశక్తి -తొట్టంబేడు: తొట్టంబేడు స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారిణి ఫర్జానాకు ఉత్తమ సీడీపీవో అవార్డు అందజేశారు. తిరుపతి కలెక్టరేట్ లో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తొట్టంబేడు సీడీపీవో ఫర్జానాకు కలెక్టరు వెంకట్రమణారెడ్డి ఉత్తమ సీడీపీవో అవార్డును ప్రదానం చేశారు. ఫర్జానా ఐసీడీఎస్ లో చేస్తున్న సేవలను గుర్తించి ఈ అవార్డు అందచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఫర్జానాకు ఉత్తమ సీడీపీవో అవార్డు రావడం పట్ల పలువురు ఆమెను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

నకిలీ పట్టభద్రులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: త్వరలో జరగనున్న శాసనమండలి ఎన్నికలలో ఎలాగైనా విజయం సాధించాలన్న దురుద్దేశ్యంతో కొందరు తిరుపతిలో పట్టభద్రుల నియోజకవర్గ ఓటరు జాబితాలో నమోదు చేయించిన నకిలీ పట్టభద్రులపై చర్యలు తీసుకోవాలని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ వెల్ఫేర్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు మంగళవారం డిమాండ్ చేశారు. పదో తరగతి ఉత్తీర్ణులు కాని వారిని నకిలీ పత్రాలతో పట్టభద్రులుగా ధ్రువీకరింపజేసి వారి పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేయించి, వారి ఓట్లతో అడ్డదారిలో విజయం సాధించడానికి జగన్ అండ్ కో చేసిన దురాగతమని ఉమేష్ ఆరోపించారు. అనర్హులను ఓటర్లుగా నమోదు చేయడంలో ఎవరెవరి హస్తం ఉందో తేల్చడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా వార్షికోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: తిరుపతిలోని శ్రీవేంకటేశ్వర ఉన్నత పాఠశాల 137వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దేవస్థానం విద్యాశాఖ అధికారి డా.ఎం.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన స్విమ్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వి.వనజాక్షమ్మ మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలు జె.సంధ్య వార్షిక నివేదికను వినిపించారు. హెచ్‌డిపిపి కో-ఆర్డినేటర్ డాక్టరు ఇజి.హేమంత్‌కుమార్, ఫిజికల్ డైరెక్టరు కుమార్, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కె.చంద్రశేఖర్, పూర్వ విద్యార్థి ఎ.సంపత్‌కుమార్, టేక్వాండో కోచ్ గోపినాయుడు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

మహిళల సమాన భాగస్వామ్యంతోనే సమాజాభివృద్ధి

జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి

ప్రజాశక్తి-తిరుపతిటౌన్: అన్ని రంగాల్లో మహిళల సమాన భాగస్వామ్యంతోనే సమాజాబివృద్ధి సాధ్యమని.. మార్చి 8న ఎంబ్రేస్ ఈక్విటీ.. లింగ సమానత్వంపై దష్టి పెట్టండి అనే నినాదంతో మహిళా దినోత్సవాన్ని చేపట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి అన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీఆర్‌డీఏ, మెప్మా, మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మహిళలందరికీ ముందస్తు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి రంగంలో మహిళల సాధికారత సాధించే దిశగా, వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి హక్కులు, చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేదిక కావాలన్నారు. బాల్యవివాహాలు చేయరాదని సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస రావు మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయబడుతున్నాయని, చిన్న నీటి బిందువుగా ప్రారంభమైన పొదుపు సంఘాలు నేడు మహిళా స్వాలంబనకు సాధికారతకు ఓ శక్తిగా నిలిచాయని తెలిపారు. లింగ సమానత్వం సమాజ అభివద్ధి కి ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వివిధ పోటీలలో గెలుపొందిన మహిళా ఉద్యోగులకు, మహిళా సంఘాల సభ్యులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో జిల్లా పథక సంచాలకులు డీఆర్డీఏ జ్యోతి, మెప్మా పీడీ రాధమ్మ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జయలక్ష్మి, డీఎంహెచ్‌వో శ్రీహరి, మహిళా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మహిళలకు చదువే విలువైన ఆభరణం

ప్రజాశక్తి- పిచ్చాటూరు: మహిళలకు చదువే విలువైన ఆభరణమని.. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మంగళవారం నారాయణవనం మండలంలోని వేదవ్యాస పాఠశాలలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళా ఉద్యోగులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను పూలమాలు, శాలువలతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని.. కుటుంబంతోపాటు పిల్లల భవిష్యత్తుకు బంగారుబాటలు వేస్తున్నది కేవలం మహిళలేనని అభినందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు కోనేటి సుమన్‌కుమార్, మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ఎంపీపీ దివాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



పుత్తూరు టౌన్: పుత్తూరులోని స్త్రీ శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ భారతి మాట్లాడుతూ పుత్తూరు మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు సరైన సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త యశోదను ఘనంగా సత్కరించారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు సూపర్వైజర్లు భారతితోపాటు గీతాంజ, మెయిన్ స్కూల్ టీచర్లు, విద్యార్థినులు అంబేద్కర్ సర్కిల్ వద్ద మానవహారం నిర్వహించి మహిళల హక్కులు.. చట్టాలను వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు.. మహిళలు పాల్గొన్నారు.

రేణిగుంట: రాయల్ చెరువు పార్థుకిరణ్ చారిటబుల్ ట్రస్టు, వేమాపురం సంజీవరెడ్డి మెమోరియల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విప్పమానుపట్టెడలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

తులసి విశ్వనాథ్‌కు అంతర్జాతీయ అవార్డ్



ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి విశ్వం విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎన్.తులసి విశ్వనాథ్ రెడ్డికు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ మనం ఫౌండేషన్ వారు వరల్డ్ గోల్డ్ హ్యూమానిటేరియన్ ఉమెన్ అవార్డ్ –2023 పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మనం ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ విద్యా, సేవ రంగంలో తులసి కృషి చేస్తూ,ఆదర్శంగా నిలుస్తున్న ఆమె ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డ్ కు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.విశ్వ నాథ్ రెడ్డి , స్కూల్ ఉపాధ్యాయ బందం తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

నేదురుమల్లి జనార్ధన్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



ప్రజాశక్తి-వెంకటగిరి: దివంగత ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ విగ్రహాన్ని వెంకటగిరి పట్టణ పరిధిలోని క్రాస్‌రోడ్డు సెంటరులో ఏర్పాటు చేయాలని 14వ వార్డు కౌన్సిలర్ ఆరి శంకరయ్య కోరారు. తిరుపతి జిల్లా పార్టీ అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని పార్టీ పట్టణ సమన్వయ సమావేశంలో ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటగిరి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డికి గుర్తుగా ఒక్క విగ్రహం లేకపోవడం శోచనీయమన్నారు. వెంకటగిరిలో 9వ బెటాలియన్, హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ కళాశాల, ఐటిఐ, గురుకుల పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. వెంకటగిరిని కలుపుతూ రైల్వేకోడూరు రోడ్డు పనులు ప్రారంభించారన్నారు. ఆయన సతీమణి మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మీ హయాంలో దాదాపు రూ.100 కోట్లతో వెంకటగిరి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చే సమ్మర్‌స్టోరేజ్‌ను ఏర్పాటు చేశారన్నారు. ఇకనైన ఆయన గుర్తుగా శిలా విగ్రహాన్ని పట్టణ పరిధిలోని క్రాస్‌రోడ్డు సమీపంలో ఏర్పాటు చేయాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వడమాలపేట మండలం ఓబీఆర్‌కండ్రిక ఎస్టీ కాలనీకి చెందిన సుబ్రహ్మణ్యం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా సోదరుడు రాంప్రసాద్ రెడ్డి మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రోజా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆయన భార్య అమ్ములుకు రూ.25 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, వైస్ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధే లక్ష్యం



ప్రజాశక్తి-కోట: ప్రభుత్వ నిధులతో మండలంలోని అన్ని పంచాయతీలను అభివద్ధి మార్గంలో నడిపించడమే తమ లక్ష్యమని కోట ఎంపీడీవో భవాని అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని 21 పంచాయతీలకు కేటాయించిన అన్ని రకాల నిధులతో సకాలంలో పనులు చేపట్టేలా ఆయా పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు అందించామన్నారు. పారిశుద్ధ్య పనుల్లో భాగంగా బ్లీచింగ్ చల్లడం, మందులు పిచికారీ చేయడం, డ్రైనేజీలో చెత్తాచెదారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం, ఎక్కడా నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎంఈవో వెంకట సునీల్ కుమార్‌తో కలిసి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తూ విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎంపీడీవో విధులను గుర్తించిన ప్రభుత్వ ఉన్నతాధికారులు ఆమెకు రిపబ్లిక్ డే దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవోగా అవార్డును అందుకున్నారు.

పారదర్శకంగా ఎంఎల్‌సి ఎన్నికలు జరగాలి

ప్రజాశక్తి-తిరుపతి టౌన్: ఎంఎల్‌సి ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులు, సిబ్బందిపై వుందని పట్టభద్రుల నియోజకవర్గ పరిశీలకులు కాటమనేని భాస్కర్ అన్నారు. సూక్ష్మ పరిశీలకులుగా (మైక్రో అబ్జర్వర్లు) గత ఎన్నికల అనుభవం ఉన్నా ఎన్నికల సమయంలో తప్పనిసరిగా విధుల నియమావళి చదవాలని, అర్థం చేసుకోవాలని, సందేహాలను నివత్తి చేసుకోవాలని ఉపాధ్యాయ నియోజకవర్గ పరిశీలకులు కోనా శశిధర్ అన్నారు మంగళవారం ఉదయం స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ సావేరి ఆడిటోరియంలో మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతులలో ఎన్నికల పరిశీలకులైన కాటమనేని భాస్కర్, కోనా శశిధర్, జిల్లాకలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పలు సూచనలు చేశారు. ప్రకాశం -నెల్లూరు- చిత్తూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ శిక్షణ తరగతులలో సూచించిన సూచనలను తప్పని సరి అవగాహన చేసుకుని పాటించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణలో మనం ప్రభుత్వ ఉద్యోగులుగా ఎన్నికల కమిషన్ సూచించిన విషయాలను తూ.చ. తప్పకుండా పాటించాలని 99.99 తెలిసి ఉన్న మిగిలిన 0.1 కూడా మన సొంత నిర్ణయాలు తీసుకోరాదని ఇది కూడా ఎన్నికల కమిషన్ నుండే నివత్తి చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఈ నెల 13న జరిగే పోలింగ్ ప్రక్రియలో ఉదయం 6 గంటలకు హాజరు గా వుండాలని 7.00 గంటలకు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి పోలింగ్ ఏజెంట్లకు పాసులు అందిస్తారని, 7.30 గంటలకు బ్యాలెట్ బాక్స్ లను పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో సీల్ వేయడం జరుగుతుందని, ఆ సమయంలో పోలింగ్ ఏజెంట్లు అందుబాటులో లేకుంటే పోలింగ్ ప్రిసైడింగ్ అధికారే బ్యాలెట్ బాక్స్ ను సీల్ చేసి పోలింగ్ నిర్వహణకు సిద్ధం చేస్తారని అన్నారు. 7.58 గంటలకు పోలింగ్ ప్రిసైడింగ్ అధికారి ఎన్నికల డిక్లరేషన్ చదివి, 8.00 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభిస్తారని సాయంత్రం 4.00 గంటల వరకు వరకు ఓటర్లకు పోలింగ్ అవకాశం ఉంటుందని అన్నారు. అంతకుముందు రిటైర్డ్ జెసి వి.ఆర్.చంద్రమౌళి పోలింగ్ సమయంలో మైక్రో అబ్జర్వర్లుచేపట్టాల్సిన విధులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి, సందేహాలను నివత్తి చేసారు. ఉపాధ్యాయ నియోజకవర్గ బ్యాలెట్ పింక్ , పట్టభద్రుల నియోజక వర్గ బ్యాలెట్ తెలుపు రంగులో ఉంటుందని అన్నారు.

మామిడిలో తేనెమంచు పురుగు నివారించాలి



ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: ప్రస్తుతం మామిడి నిండు పూత దశలోఉందని..ఈ దశలో తేనెమంచు పురుగు, తామరపురుగులు ఆశించి తీవ్రంగా నష్టపరుస్తాయని మండల ఉద్యానశాఖాధికారి శివకుమారి రైతులకు సూచించారు. మంగళవారం గోటూరువాండ్లపల్లి, తవ్వాండ్లపల్లి, అరికెలవారిపల్లి రైతుల మామితోటలను పరిశీలించి రైతులకు తగుసూచనలు చేశారు. కార్యక్రమంలో సిబ్బంది పూర్ణిమ, రైతులు పాల్గొన్నారు.

పదోతరగతి విదార్థులపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి–బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విశేషంగా కృషి చేస్తున్నారు. పదో తరగతి ఫలితాలే విద్యార్థి జీవితాన్ని మారుస్తుందని ప్రధానోపాధ్యాయులు ఎల్ విజయ్‌కుమారి విద్యార్థులకు సూచిస్తున్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ రోజువారీగా పరీక్షలు నిర్వహిస్తున్నారు.

ఎస్వీయూ క్యాంపస్ స్కూల్లో మహిళా దినోత్సవ వేడుకలు

తిరుపతి టౌన్ : ఎస్వీయూ క్యాంపస్ స్కూలు నందు మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రెడ్డి వారి చక్రపాణి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు లేనిదే లోకం లేదన్నారు. మహిళలు మహారాణులు అన్నారు .ఎక్కడ మహిళలు గౌరవించబడతారో, ఎక్కడ ఆనందంగా ఉంటారో ఆ స్థలం ఎంతో పవిత్రమైనదని అన్నారు .మహిళలను గౌరవించడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు . 23వ డివిజన్ కార్పొరేటర్ ఆర్.వెంకటేష్, అర్బన్ ఎంఇఒ హెచ్.ప్రభాకర్‌రాజు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవసరమైన విద్యా సామాగ్రిని అందజేశారు. మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మురళీకష్ణ, ఉపాధ్యాయురాలు సరిత, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ సాయి ప్రసన్న, పట్నూలు వీధి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బి.మునికష్ణ నాయుడు పాల్గొన్నారు.

విద్యతోనే మహిళా సాధికారత : కమిషనర్



ప్రజాశక్తి-తిరుపతి టౌన్: విద్యతోనే మహిళా సాధికారత సాధ్యమని, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అనుపమ అంజలి ఐ. ఏ.ఎస్. అన్నారు. ప్రపంచ మాహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ అనుపమ మాట్లాడుతూ మహిళలు తమ బాధలు, సమస్యలను చర్చించుకోవడానికి, నలుగురితో పంచుకోవడానికి ఒక రోజు ఉండాలనే ఉద్దేశ్యంతో మహిళా దినోత్సవం ప్రకటించారని, తొలిసారి అమెరికాలోని చికాగోలో మహిళా దినోత్సవానికి 1908లోనే బీజాలు పడ్డాయన్నారు. పలు దేశాల్లో మహిళలు మహిళా దినోత్సవాలను నిర్వహించుకున్నారన్నారు. అయితే చివరిగా మార్చి 8వ తేదీని మాహిళా దినోత్సవంగా నిర్ణయించడం జరిగిందన్నారు. మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు నడిస్తే సాధించలేనిది ఏది లేదన్నారు. పూర్వం ఒక మహిళ చదుకోవాలంటే ఎన్నో ఇబ్బందులు ఉండేవని, ప్రస్తుతం మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తుండడం సంతోషకరమన్నారు. చిన్నతనం నుండే ఒక గోల్ ఏర్పరుచుకుని సాధించేందుకు కషి చేయాలని, మహిళలు ఎంత ఎదిగినా ఒదిగి ఉండే లక్షణాలు కలిగి ఉండాలని అప్పుడే తాము అనుకున్నది సాధించగలని చెబుతూ మరోసారి మహిళలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేసారు.

ఓ మహిళా వందనం

(ప్రజాశక్తి-శ్రీకాళహస్తి)

కోడికూత కన్నా ముందుగా లేచి
కాలమానంతో పోటీ పడుతూ
కుటుంబ విధులు నిర్వహిస్తూ
నిత్యం ప్రమిదలా వెలుగునిచ్చే
ఓ మహిళా..నీకు వందనం
పురిటి నొప్పులతో పునర్జన్మ నెత్తి
ఎందరో మహనీయులకు జన్మనిచ్చి
భారతావని నుదుటన వీరతిలకం దిద్ది
చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన
ఓ వీరనారీ..నీకు వందనం
అమ్మగా అందరికీ ప్రాణం పోసి
అర్థాంగిగా జీవితానికి అర్థం చెప్పి
సోదరిగా ప్రేమాభిమానం పంచి
బహుముఖ పాత్రలలో మాకైనిలిచిన
ఓ స్త్రీ మూర్తి..నీకు వందనం
సభ్యసమాజం నీ పట్ల
చిన్న చూపు చూసినా
పెద్ద మనసుతో నీవు పెట్టే
క్షమాభిక్ష గుణానికి
వందనం... అభివందనం
నీ ఉనికి లేనిదే సష్టే లేదని
అంతా నీవై, అన్నింటా నీవై
మా పురోభివద్ధికి శ్రమించి
ఈ ప్రపంచాన్ని నడిపించే నీకు
ఏమిచ్చి ఋణం తీర్చుకోవాలి
మరు జన్మ ఉంటే మరణించి
మరలా నీ కడుపున జన్మించడం తప్ప

(రచయిత:-కయ్యూరు బాలసుబ్రమణ్యం, సెల్:7780277240)

గల్లా అరుణ కుమారికి ఘన సత్కారం

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: తవణంపల్లి మండలం దిగుమాగం గ్రామంలో మాజీ మంత్రి గల్లా అరుణకుమారి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ సంబరాలు నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వివిధ రంగాల్లో మహిళా అభ్యున్నతికి విశేషమైన సేవలందిస్తున్న మహిళలు, దిగుమాగం, కొండ్రజుకాలువ, అరగొండ, సమీప గ్రామంలో గల మహిళలు పాల్గొని మహిళా దినోత్సవం సందర్భంగా సంబరాలు చేసుకున్నారు. అనంతరం మహిళా అభ్యున్నతికి విశేష సేవలందించిన గల్లా అరుణ కుమారిని ఘనంగా సత్కరించారు. అమర హాస్పిటల్ అధినేత్రి గౌరనేని రమాదేవి, దుర్గా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.